

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

గురువారం 25 డిసెంబర్ 2025

పేజీలు 11


అత్యంత కనిష్ట స్థాయికి ఉష్ణోగ్రతలు

వృద్ధులకు, పిల్లలకు తప్పని అవస్థలు

ఆక్వా సేద్యంపై ప్రభావం చూపుతున్న శీతల వాతావరణం

వరి సేద్యానికి కూడా తప్పని తెగుళ్ల బెడద



పొగమంచు వాతావరణంతో పొంచి ఉన్న ప్రమాదాలు

# బాబోయ్... చలి చంపేస్తుంది..



సాధారణంగా పలమనేరు నియోజకవర్గంలో వి.కోట నందు 35 డిగ్రీల నుంచి ఇటీవల కాలంలో 40 డిగ్రీల ఉష్ణోగ్రత వరకు వేసవిలో నమోదు అవుతుంటాయి. అంత ఉష్ణోగ్రతనైనా భరించగలం కానీ.. చలిని భరించలేకున్నాం అంటూ పలమనేరు నియోజకవర్గం వి.కోట ప్రజలు వాపోతున్నారు. మునుపెన్నడూ లేని విధంగా కనిష్ట స్థాయికి ఉష్ణోగ్రతలు చేరడంతో చలి పులి ప్రజలను చంపేస్తోంది. వృద్ధులకు, పిల్లలకు ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా ఆక్వారైతుల పాలిటి చలి వాతావరణం శాపంగా మారిందనడంలో సందేహం లేదు.

5 లో

శీతల వాతావరణం కారణంగా వరి సేద్యంలో కూడా తెగుళ్లు ఎక్కువై అన్నదాతకు తిప్పలు తప్పడం లేదు. వీటన్నింటినీ మించి పొగ మంచు రహదారులను కప్పేస్తుండడంతో వాహన ప్రమాదాల ముప్పు పొంచి ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచిస్తోంది. ఆరోగ్య రక్షణపై కూడా జాగ్రత్తలు వహించాలని వైద్య నిపుణులు పలు సూచనలుమంచు కురిసే వేళలో!

వి.కోట, మేజర్‌న్యూస్...



## రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించిన టిటిడి చైర్మన్

4 లో

మండలంలోని గణేష్‌పురం పంచాయతీ లక్ష్మీపురం ఏపీడబ్ల్యూ సమర శత సేవా ఫౌండేషన్ శ్రీతిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని నిర్మించారు.

వైకుంఠ ఏకాదశికి జిల్లాలోని అన్నిదేవాలయాలలో

## పటిష్టమైన భద్రత

రియల్ టైమ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సీసీ కెమెరాలు, డ్రోన్‌లతో 24 గంటలు నిరంతర పర్యవేక్షణ

నకిలీ టోకెన్లు జారీ చేసినా, నకిలీ టోకెన్లతో వచ్చినా సంబంధిత వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు



4 లో

## రేపు సీఎం తిరుపతి రాక

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భారతీయ విజ్ఞాన సమ్మేళనం కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు శుక్రవారం హాజరు కానున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, ఎస్పీ, జెసి సీఎం పర్యటనపై సమీక్షించారు. బుధవారం ఎస్వి అగ్రికల్చర్ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిపాడ్‌ను వారు సందర్శించారు. అనంతరం కళాశాల నుంచి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంకు రోడ్డు మార్గాన సీఎం పర్యటించనున్నారు. ఆ మార్గంలో ఇప్పటికే అధికారులు రెండు మార్లు రైల్‌రన్ నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పకడ్బందీగా చేసినట్లు జిల్లా అధికారులు తెలిపారు. అనంతరం జాతీయ సంస్కృత వర్సిటీలోని క్రీడామైదానంలో ఏర్పాటును నిశితంగా పరిశీలించి వర్సిటీ అధికారులకు భద్రత ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్, రెవెన్యూ, విద్యాశాఖ, ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గ్రౌండ్లో ఏర్పాట్లు పరిశీలన. జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయం వేదికగా నాలుగు రోజులు పాటు జరుగునున్న భారతీయ విజ్ఞాన సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యమంత్రితోపాటు పలువురు కేంద్ర మంత్రులు అధికారులు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం సభా ప్రాంగణంలోని ఏర్పాట్లు ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొంపెల్ల సుబ్బరాయ శాస్త్ర, జిల్లా అధికార యంత్రం కలిసి పరిశీలించారు. సైన్స్, టెక్నాలజీ ఎక్స్ పో... భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో భాగంగా భారత దేశ సమాజంలో తరతరాలుగా



మిగతా 4లో

## తిరుపతి జిల్లా పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా రంగినేని

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**



తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడును ఎంపీపీ చేశారు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు . శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆశయాలను ముందుకు తీసుకుని పోయి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# ఆర్కే విద్యాసంస్థలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆర్‌కే విద్యాసంస్థల ఆధ్వర్యంలో వీక్ష, వినాయక క్యాంపస్‌లలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపస్‌లను క్రిస్మస్ అలంకరణలతో ఆకర్షణీయంగా ముస్తాబు చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, త్యాగం, సేవాభావానికి ప్రతీక అన్నారు. యేసుక్రీస్తు బోధించిన మానవత్వ విలువలు నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ విలువలను తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. సంస్థ డైరెక్టర్ ఆర్‌కే విమల మాట్లాడుతూ అన్ని మతాలు, అన్ని మాటలు మానవత్వం వైపే దారితీస్తాయని తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ ప్రత్యేకత అని పేర్కొంటూ, పండుగలు మనల్ని మరింత దగ్గర చేసే శక్తిని కలిగి ఉన్నాయన్నారు. అకాడమిక్ డైరెక్టర్ శివకుమార్ మాట్లాడుతూ పండుగల ద్వారా విద్యార్థుల్లో నైతిక విలువలు, సాంస్కృతిక అవగాహన పెరుగుతుందన్నారు. విద్యతో పాటు జీవన విలువలు కూడా అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డుకు అడ్డంగా భారీ కొండచిలువ



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** తరచు వాహనాలు తిరుగుతూ రద్దీగా ఉన్న పెనుమూరు నేంద్రగుంట మార్గమధ్యంలోని గుట్ట కింద పల్లి హరిజనవాడ సమీపంలో రోడ్డుకు అడ్డంగా భారీ కొండచిలువ మంగళవారం రాత్రి రోడ్డుకు అడ్డు రావడంతో వాహనదారులు ఒక్కసారిగా హడలెత్తిపోయారు. 13 అడుగులు పొడవున్న ఈ కొండచిలువ, నెమ్మదిగా కదులుతూ రోడ్డు దాటుతూ ఉండడంతో అటు వచ్చే వాహనదారులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. ఈ పరిసర ప్రాంతంలో ఇంత పెద్ద కొండ చిలువ ఎలా వచ్చిందంటూ ఆశ్చర్యపోయారు. భారీ పాము నివాసాల ఉండే ప్రదేశాలు వచ్చుంటే ఏ మయ్యాదంటు వాపోయారు. ఆ కొండచిలువ పాము రోడ్డు సమీపంలో ఉన్న పంట పొలాల వైపు వెళ్లిపోయింది.

# ఆర్ఐ జయకృష్ణను సన్మానించిన ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు



**రేణిగుంట, మేజర్ న్యూస్:** నూతనంగా ఏర్పాటు శ్రీకాళహస్తి డివిజన్ ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఎన్నికల్లో సంయుక్త కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన రేణిగుంట మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయక ృష్‌?కు రేణిగుంట ప్రెస్‌క్లబ్ అసోసియేషన్ అసోసియేషన్ అధ్యక్షుడు కందుకూరి మురళి రాయల్ మరియు కార్యవర్గ సభ్యులు. బుధవారం రేణిగుంట రేణిగుంట తాసిల్దార్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమంలో జయకృష్ణను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అధ్యక్షుడు మురళి ప్రధాన కార్యదర్శి మణి మాట్లాడుతూ, రెవెన్యూ అధికారి జయకృష్ణ రెవిన్యూ సిబ్బంది వ్యవస్థపై చూపుతున్న నిబద్ధత, రెవెన్యూ వ్యవస్థలో సమర్థవంతమైన సేవలే ఈ ఏకగ్రీవ ఎన్నికకు కారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అనంతరం జయకృష్ణ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఉద్యోగ బాధ్యతలతో పాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సతీష్, విజయకుమార్, మునిరామయ్య, హరి, ఆఫ్సర్, సంకేష్ యాదవ్, నాగూర్ తదితరులు పాల్గొని అభినందించారు.

# ఘనంగా జీడి నెల్లూరు ఎమ్మెల్యే థామస్ పెళ్లిరోజు వేడుకలు





**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గం తెలుగు దేశం ఎమ్మెల్యే గెలుపు అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన యంగ్ డైనమిక్ ఎమ్మెల్యే డాక్టర్ థామ స్ సతీమణి శాంతి రెడ్డి వివాహ వార్షికోత్సవం ఎస్ఆర్ పురం మండలం పుల్లూరు క్రాస్ రోడ్‌లో మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు సాఫ్ట్వేర్ బాలు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి టపాకాయలు పేల్చి అంగరంగ వైభవం గా సంబరాలు నిర్వహించారు అలాగే సుమారు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో బిజెపి ఇంచార్జ్ రాజేంద్రన్ సింగల్ విండో ప్రెసిడెంట్ నిరంజన్ రెడ్డి బీసీ సెల్ అధ్యక్షుడు హేమాద్రియాదవ్ మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచ లం, ఆర్టిఐ జిల్లా అధ్యక్షుడు జయరాజ్ భూపతిరెడ్డి గోవింద్ రెడ్డి చిన్నబారాజు ఆరోగ్యం ఏకాంబరం రెడ్డి గల్ల రాజ్ కుమార్ మునిరత్నం రెడ్డి నోమేష్, అప్పలరాజు బ్రహ్మయ్య నాయుడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నోబెల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు క్రిస్మస్ వేడుకలు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని నోబెల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు బుధవారం ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ సురేష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రతి ఒక్కరితో మంచిగా ఉండాలని, శ్రద్ధగా చదువుకోవాలని, మంచిగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు వారి నృత్య ప్రదర్శనతో అలరించారు. పిల్లలు శాంతాక్లాస్ వేషధారణతో పలు వేషధారణతో ముస్తాబై వచ్చారు. పలువురు పిల్లలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగలక్ష్మి, ఉపాధ్య బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డునకు భూమి పూజ



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు పంచాయతీ అరుంధతి వాడ నుండి పాతఊరు వరకు 284 మీటర్లు 10 లక్షలు సిమెంట్ రోడ్డుకు తెలుగుదేశం పార్టీ మండలం అధ్యక్షుడు రావిళ్ల మునిరాజు నాయుడు ఆధ్వర్యంలో బుధ వారం భూమి పూజ చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజక వర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు తొట్టంబేడు మండలంలో అభివ ృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని అన్నారు. తెలుగుదేశం నాయకులు, తంగేళ్లపాలెం పిఎసిఎస్ బ్యాంక్ చైర్మన్ భాస్కర్ ముదిరాజ్, మనీ అలియార్ సుబ్రహ్మణ్యం, చందు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చెక్ పోస్టును తనిఖీ చేసిన ఏఎంసి చైర్మన్



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మండలం నడుమూరు లోని ఏఎంసి చెక్ పోస్ట్ ను ఏఎంసి చైర్మన్ జి.ఎం రాజు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ చెక్ పోస్ట్ గుండా రాకపోకలు సాగించే వాహనాల వివరాలు, రిజిస్టర్‌ను పరిశీలించారు. చెక్ పోస్ట్ సిబ్బంది అప్ర మత్తంగా ఉండాలని, అవినీతి ఆరోపణలు వస్తే తక్షణం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో భారీ సైబర్ మోసం ?

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆన్‌లైన్ ఇన్‌స్టిట్యూషనల్ ట్రేడింగ్ పేరుతో ఒక వ్యక్తిని మోసం చేసిన ఘటనపై పోలీసులకు ఫిర్యాదు అందింది. తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ టి. చిన గోవిందు తెలిపిన వివరాల మేరకు బీటెక్ పూర్తి చేసి ఒక ప్రైవేట్ కంపెనీ లో జాబ్ చేస్తున్న 42 సంవత్సరాల వ్యక్తికి గతనెలలో ఒక గుర్తుతెలియని వాట్సాప్ నెంబర్ నుండి లింక్ పంపించి, ఆన్లైన్ ఇన్స్టిట్యూషనల్ ట్రేడింగ్ లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించారు. అనంతరం యుహెచ్ ఎన్ డబ్ల్యు ఐ అనే యాప్‌ను ఇన్‌స్టాల్ చేయించి, ఇన్‌స్టిట్యూషనల్ షేర్లు, ప్రీ-ఐపీఓ ట్రేడింగ్ పేరుతో వివిధ బ్యాంక్ ఖాతాలకు విధ దశల్లో మొత్తం 33,25,000 బదిలీ చేయించారు. యాప్‌లో లాభాలు వచ్చినట్లు చూపించి, విత్‌డ్రాకు ప్రయత్నించిన సమయంలో పలు నిబంధనలు పెట్టడంతో అనుమానం కలిగి, సైబర్ క్రైమ్ అధికారులను సంప్రదించగా, అది నకిలీ యాప్ అని నిర్ధారణ అయింది. ఈ మేరకు బాధితుడు సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి, సంబంధిత బ్యాంక్ ఖాతాలు, యాప్ లింకులు, ఫోన్ నంబర్లు, డిజిటల్ ట్రాన్సాక్షన్లపై సైబర్ నిపుణుల సహాయంతో లోతైన దర్యాప్తు చేపడుతున్నామని పోలీసులు తెలిపారు. ప్రజలు ఎవరూ కూడా తెలియని లింకులు, యాప్‌ల ద్వారా ట్రేడింగ్, పెట్టుబడుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అధిక లాభాలు ఆశ చూపే ఆన్‌లైన్ ఆఫర్లను నమ్మవద్దని పోలీసులు హెచ్చరించారు.

## ముగిసిన గణిత దినోత్సవ వేడుకలు




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 138వ జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎస్వీయూలో గత మూడు రోజులుగా జరిగిన కార్యక్రమాలు బుధవారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి వీసీ టాటా నర్సింగరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మెషన్ లర్నింగ్, కృత్రిమ మేధస్సు, క్వాంటమ్ టెక్నాలజీ వంటి ఆధునిక సాంకేతిక రంగాలన్నీ గణితంపై ఆధారపడినవేనన్నారు. గణితం లేకుంటే శాస్త్ర సాంకేతిక రంగాలు మనుగడ సాధించలేవన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ మనోహర్ జి చాస్కర్, ప్రొఫెసర్ వీఓఎన్రెడ్డి, కన్వీనర్ ప్రొఫెసర్ జయసుబ్బారెడ్డి, ప్రొఫెసర్ సుగుణమ్మ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హిందీ సలహా కమిటీ సభ్యుడిగా పీసీ రాయులు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తిరుపతికి చెందిన డాక్టర్ పీసీరాయులును కేంద్ర ప్రభుత్వం హిందీ సలహా కమిటీ సభ్యుడిగా నియమించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మూడేళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొంది. ఆయన కేంద్ర ప్రభుత్వ పరిధిలోని పలు సంస్థలకు చెందిన వివిధ హోదాలలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రజా పరిపాలన విధాన సలహా రంగాలలో ఆయనకు ఉన్న విస్త ృత అనుభవంతో ఆ మంత్రిత్వ శాఖ లో అధికారిక కార్యకలాపాలలో హిందీని సమర్థవంతంగా ప్రోత్సహించడానికి అమలు చేయడానికి గణనీయంగా దోహద పడనుంది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చదల గ్రామం నందు అనుమానాస్పద స్థితిలో పెద్దపంజాణి మండలం అప్పినేపల్లికి చెందిన వాసు(45) మృతి చెందాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోస్టుమార్టం నిమిత్తం మ ృతదేహాన్ని పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు పోలీసు దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

## ప్రత్యేక పాస్టర్ల ఐక్య క్రిస్మస్ సమావేశం



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక షెకీనా చర్చిలో క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక పాస్టర్ల ఐక్య క్రిస్మస్ సమావేశంలో పాస్టర్లు, పాస్టరమ్మలు పాల్గొన్నారు. పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్. ఆరుళ్ అరసు మాట్లాడుతూ యేసు లోకరక్షకుడిగా జన్మించిన విధనం చూడగా క్రీస్తు ఒక పశువుల పాకలో జన్మించడం, పశువుల తొట్టిలో పరుండబెట్టియుండడం ఆయన దీనునిగా జన్మించాడన్ని సూచిస్తుందని అటువంటి క్రీస్తు కలిగిన దీన మనస్సు అందరు కలిగియుండి, ఆయన చూపిన ప్రేమ, దయ, జాలి మార్గములో నడవాలని పిలుపునిచ్చారు. ఈ క్రిస్మస్ సందర్భంగా ప్రతి క్రైస్తవ సంఘాలు దీనులకు, దరిద్రులకు పేదవారికి, బీదలకు, ఆపన్న హస్తం అందించి నిజమైన క్రిస్మస్ జరుపుకోవాలని పిలుపునిచ్చారు. తదుపరి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. సమావేశంలో కార్యదర్శి రెవ. జైపాల్, పాస్టర్. దిలీప్ కుమార్, పాస్టర్.జెర్మియా, దేవర్ జాన్, మోషే, తిమోతి, స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలను తొలగించండి



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారిపై రోడ్డుకు ఇరువైపుల ఆక్రమణలు పెరిగి వాహనాలు రాకపోకలకు అంతరాయంగా మారిన కారణంగా స్వఛ్ఛేదంగా వారి వారి ఆక్రమణలను తొలగించి సహకరించాలని సి ఐ హనుమంతప్ప తెలిపారు. ఎమ్మార్వో నాగరాజు, ఎంపీడీవో చంద్రమౌళి, ఎస్సై తేజస్విని, డివిజనల్ ఇన్స్పెక్టర్ రవి శేఖర్ సిబ్బంది గాండ్ల మెట్ట కూడలి వద్ద నుంచి ఇరువైపులా షాప్ యజమానులకు ముందస్తు సమాచారం గా రాకపోకలకు అంతరాయం కలగకుండా సహకరించమని తెలియజేశారు. తాసిల్దార్ నాగరాజు డివిజనల్ ఇన్స్పెక్టర్ రవిశేఖర్ సిబ్బందితో రోడ్డు ఇరువైపులా సర్వే నిర్వహించారు.

## వైభవంగా ఎమ్మెల్యే పెళ్లి రోజు వేడుకలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలోని గాండ్ల మిట్ట కూడలి వద్ద తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజన్ ఆధ్వర్యంలో సింగల్ విండో అధ్యక్షులు జనార్దన్ రాజు, రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు రవి యాదవ్, ఉపాధ్యక్షులు సోమశేఖర్, మాజీ ప్రధాన కార్యదర్శి హేమంత్ రెడ్డి మరియు సీనియర్ నాయకులు, కార్యకర్తలు కలసి రాష్ట్ర ప్రభుత్వ విప్, వారి సతీమణి శాంతి రెడ్డి పెళ్లిరోజు సందర్భంగా వారు సుఖశాంతులతో, కలకాలం వర్ధిల్లాలని కోరుకుంటూ భారీ కేకును కట్‌చేసి ఉత్సాహంగా పంచుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీవారిని దర్శించుకున్న బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు



**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివి సింధు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. బుధవారం ఉదయం వీఐపీ విరామ సమయంలో పీవీ సింధు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొని ముక్కులు చెల్లించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ రంగనాయక మండపంలో మేదపండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు .ఆలయం వెలుపల పివి సింధు మీడియాతో మాట్లాడుతూ వివాహ వార్షికోత్సవం సందర్భంగా శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నాం.మలేషియా, ఇండియా, ఇండోనేషియా టోర్నమెంట్స్ జరగనున్నాయి. టోర్నమెంట్ లలో విజయం సాధించేలా ఆశీర్వదించాలని స్వామి వారిని కోరుకున్న.వైజాగ్ లో అకాడమీ నిర్మాణం జరుగుతోంది, వేల మంది పిల్లలకు శిక్షణ ఇచ్చేలా దీవించాలని కోరుకున్న.

## ప్రకృతి వ్యవసాయం ప్రతి ఒక్కరూ చేయాలి

**– శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని డిఆర్డిఏ మహిళ సమైక్య కార్యాలయంలో శ్రీకాళహస్తి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం వ్యవసాయ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ప్రకృతి వ్యవసాయం అంటే చాలా ఇష్టం అన్నారు. నేను కూడా ఒక ఎకరం పొలంలో ప్రకృతి వ్యవసాయం చేసి అందులో వచ్చే పెస్టిసైడ్స్ లేని కూరగాయలను తన కుటుంబ వాడుతున్నట్లు ఆయన తెలిపారు. శ్రీకాళహస్తి వ్యవసాయ శాఖ అధికారి రమేష్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పలు సూచనలు చేశారు. వ్యవసాయ శాఖ అధికారి ఏడిఏ రమేష్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి సురేందర్ రెడ్డి ఏవో మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా భూసారం పెంచుకుంటూ సేంద్రియ ఎరువుల వాడకంతో రసాయనిక రహిత పంటలు సాగుచేసి లాభాలు పొందాలన్నారు. పెరిటి సాగుతో లాభాలు పొందవచ్చని ప్రతి రైతు తమ పరిధిలో విరి విరిగా కూరగాయలు సాగు చేసి నిత్య సంపాదన చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏబీఎన్ నరసింహులు, సీసీలు, వివో ఏలు, ఎస్ హెచ్ జి లీడర్లు, ఎఫ్ఎమ్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో ఐఐఎం ఏర్పాటు చేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రిని కోరిన ఎంపీ గురుమూర్తి



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) ఏర్పాటు చేయాలని తిరుపతి పార్లమెంటు సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్‌కు లేఖ రాశారు. దేశవ్యాప్తంగా ఉన్నత విద్యా సంస్థలను విస్తరించాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా తిరుపతిలో ఐఐఎం ఏర్పాటు చేయాలని ఆ లేఖలో ఎంపీ విజ్ఞప్తి చేశారు. ఉన్నత విద్యను బలోపేతం చేయడం, ప్రాంతీయ సమతుల్య అభివృద్ధిని సాధించడం, అలాగే సమగ్ర వృద్ధిని ప్రోత్సహించడంలో ఈ ప్రతిపాదన ఎంతో కీలకమని ఎంపీ తన లేఖలో పేర్కొన్నారు. తిరుపతిలో ఐఐఎం ఏర్పాటు చేయడం వల్ల స్థానిక విద్యార్థులకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారికి, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి నాణ్యమైన మేనేజ్‌మెంట్ విద్య అందుబాటులోకి వస్తుందని ఆయన తెలిపారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు కలిగిన విద్యా సంస్థ ఇక్కడ అందుబాటులోకి రావడం వలన స్థానిక విద్యార్థులు ఉన్నత చదువుల కోసం మెట్రో నగరాలకు వలస వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని, తద్వారా ఇక్కడ సామాజిక పురోగతి సాధ్యమవుతుందని ఎంపీ అభిప్రాయపడ్డారు. తిరుపతి నగరం ఇప్పటికే వేగంగా అభివృద్ధి చెందుతున్న విద్యా కేంద్రంగా మారుతోందని, ఐఐఎం ఏర్పాటుకు ఇక్కడ అన్ని సాను కూల అవకాశాలు ఉన్నాయని ఆయన కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో తిరుపతిలో ఐఐఎం స్థాయి సంస్థ ఏర్పాటు కోసం తక్షణమే సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ కోరారు. అలాగే, ఐఐఎం చట్టం 2017 ప్రకారం దీనిని జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థగా గుర్తింపు ఇవ్వాలని, గ్రామీణ, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు అవకాశాలు కల్పించేలా ప్రత్యేక ప్రవేశాలు, స్కాలర్‌షిప్ విధానాలు రూపొందించాలని సూచించారు. తిరుపతిలో ఐఐఎం ఏర్పాటు అయితే కేవలం ఆంధ్రప్రదేశ్ కాకుండా దేశానికి కూడా ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, ఈ విజన్‌ను సాకారం చేయడానికి కేంద్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందని ఎంపీ గురుమూర్తి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆకట్టుకున్న జిల్లా స్థాయి కెరీర్ ఎక్స్‌పో

**– నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలి**
**– డీఈఓ కేవీఎన్ కుమార్ పిలుపు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థులు కేవలం మార్కులకే పరిమితం కాకుండా నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని డీఈఓ కేవీఎన్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, సమగ్ర శిక్షా అభియాన్ సంయుక్త ఆధ్వర్యంలో బైరాగిపట్టెడలోని గంధమనేని శివయ్య భవన్లో జరిగిన జిల్లా స్థాయి కేరీర్ ఎక్స్పో కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆసక్తి, నైపుణ్యాలకు తగ్గట్టు కేరీర్ లక్ష్యాన్ని ఎంపిక చేసుకోవాలని సూచించారు. విద్యార్థి దశ కీలక మైందని సృజనాత్మక ఆలోచనలతో ముందుకు వెళ్లాని చెప్పారు. అకడమిక్ విద్యతో పాటు ప్రత్యేకంగా నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గౌరీ శంకరరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసి, ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహించేందుకు కెరీర్ ఎక్స్ పో కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. అనంతరం విద్యార్థులు తాము రూపొందించిన ప్రయోగాలు, స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్టు నైపుణ్యాల ప్రదర్శనలు అధికారులు వీక్షకులను ఆకట్టుకున్నారు. ఈ సందరభంగా జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు అతిథులు, అధికారుల చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర పరిశీలకులు ధాయేంద్ర, స్కిల్ డెవలప్ మెంట్ జిల్లా అధికారి లోకనాథం, జి.సి.డి.ఓ పుష్ప,సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు సి.ఎం.ఓ సురేష్, ఏ.ఎం.ఓ డాక్టర్ చంద్రశేఖర్ నాయుడు, ఏ.పి.ఓ డాక్టర్ సుధాకర్ నాయుడు, ఐ.ఈ చంద్రశేఖర్ రెడ్డి,ప్రత్యామ్నాయ పాఠశాలల సమన్వయ అధికారి మీనాక్షి, ఏ.ఎస్.ఓ సారధి, ఏ.పి.ఓ భువనేశ్వరి, ఎస్వీ యూనివర్సిటీ, డైట్ ఆచార్యులు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 75వ ర్యాంక్ సాధించిన ఇందుమతికి సత్కారం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** యూపీఎస్సీ ఇటీవల విడుదులైన ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసెస్ (ఐఈఎస్) పరీక్షలో ఆల్ ఇండియా 75వ ర్యాంక్ సాధించిన తిరుపతికి చెందిన దాసరి ఇందుమతిని విశ్వ స్కూల్ అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్ విశ్వనాథ్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ ఇందుమతి నేటి యవతరానికి స్ఫూర్తి దాయకమన్నారు. డిప్లొమో విద్య ఇలాంటి ఉన్నత శిఖరాలను చేరుకునేందుకు బలమైన పునాది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకపిలేశ్వరస్వామి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, విశ్వం స్కూల్స్ అకాడమిక్ డైరెక్టర్ ఎన్ విశ్వచందన్ రెడ్డి, టీటీడీ ఉద్యోగి కుమారస్వామి పాల్గొన్నారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన వైకాపా రాష్ట్ర కార్యదర్శి



**వి.కోట, మేజర్ న్యూస్:** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా వైకాపా రాష్ట్ర కార్యదర్శి పి.యన్.నాగరాజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ కరుణ, ప్రేమ, క్షమ,సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశమని...తద్వారా, మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారన్నారు. దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురాశ నుంచి దాతృత్వం, త్యాగాలకు జీసస్ బాటలు వేశారన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరిగేలా ఎల్లప్పుడూ ఆ కరుణామయుని ఆశీస్సులు, దీవెనలు లభించాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు.

## సబీహా తబస్సుమ్‌కి యంగ్ సైంటిస్ట్ అవార్డు




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ లోని మైక్రోబయాలజీ విభాగం ప్రొఫెసర్ చండీ కుమారి మార్గదర్శకత్వంలో సబీహా తబస్సుమ్ కొక్కంటి చేసిన వినూత్న పరిశోధనకు గుర్తింపుగా యంగ్ సైంటిస్ట్ అవార్డు లభించింది. అసోసియేషన్ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ ఫార్మసీ 19వ వార్షిక సదస్సుతో పాటు, సస్టైనబుల్ డెవలప్‌మెంట్ కోసం హెల్త్‌కేర్, ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ, అగ్రికల్చర్ బయోమెడికల్ సైన్సెస్‌తో సాంకేతికతను సమగ్రపరచడంపై ప్రతిష్ఠాత్మక గ్లోబల్ కాన్ఫరెన్స్‌లో ఈ గౌరవం లభించింది. సూక్ష్మజీవుల ద్వారా జైలోనేస్ ఎంజైమ్ ఉత్పత్తి ఆప్టిమైజేషన్ పై ఆమె చేసిన పరిశోధనకు గుర్తింపుగా ఈ అవార్డును అందించారు. ఈ మేరకు మహిళా వర్సిటీ వీసీ ప్రొఫెసర్ వి.ఉమ సబీహా తబస్సుమ్ అభినందించారు. అంతర్జాతీయ వేదికపై విద్యార్థిని గుర్తింపు ముఖ్య విద్యాలయానికి గర్వకారణమని పేర్కొన్నారు.


## వారపు సంతను పరిశీలించిన జడ్పీ సీఈఓ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని పచ్చికాపలం వారపు సంతను జడ్పీ సీఈఓ రవికుమార్ నాయుడు బుధవారం పరిశీలించారు. వారపు సంత లో ఉండవలసిన కనీస అవసరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా జిటి కండిగ గ్రామానికి నూతనంగా మంజూరైన రోడ్డును సందర్శించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ పురుషోత్తం, పంచాయతీరాజ్ ఏఈ మధుసూదన్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రిషి, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, సంక్షేమ సహాయకుడు కార్తీక్, క్లస్టర్ ఇంచార్జ్ చంగల్రాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ కమిటీల్లో గూడూరు గుమగుమలు







**గూడూరు, మేజర్‌న్యూస్**

తెలుగుదేశం పార్టీ తిరుపతి పారట్లమెంట్ కమిటీల ఎంపిక లో గూడూరు నియోజకవర్గం నుంచి పలువురికి ప్రాధాన్యం ఇవ్వడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. దేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా చిల్లకూరు మండలంకి చెందిన ఉచ్చూరు వెంకటేశ్వర్లురెడ్డి నియమించారు. సుదీర్ఘ కాలం పార్టీకి సేవలంది స్తూ చిల్లకూరు మండల పార్టీ అధ్యక్షుడుగా విశేష కృషి చేశారు. అదే విధంగా పార్టీ అధికార ప్రతినిధిగా అబ్దుల్‌రహీమ్, కుంచం దయాకర్‌లు, పార్లమెంట్ కార్యదర్శులుగా పిద్దపురెడ్డి పోలమ్మ, కోశాధికారిగా గుండాల భారతమ్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఏసుపాక పెంచలయ్యలను ఎంపిక చేశారు. పార్టమెంట్ కమటీల ఎంపికలో ఎంఎల్ఏ డాక్టర్ పి సునీల్ కుమార్ అన్ని వర్గాలను లసమతుల్యం చేస్తూ తీసుకున్న నిర్ణయం పట్ల నియోజకవర్గంలో హర్షం వ్యక్తం చేస్తున్నారు. కిమటీలో తమ ఎంపికకు ప్రాధాన్యం ఇచ్చిన ఎంఎల్ఏ సునీల్‌కుమార్, కొండేపాటి గంగా ప్రసాద్, తానంకి నానాజిలకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## వైకుంఠ ఏకాదశికి జిల్లాలోని అన్ని దేవాలయాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు అమలు

**రియల్ టైమ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సీసీ కెమెరాలు, డ్రోన్‌లతో 24 గంటలు నిరంతర పర్యవేక్షణ**

**నకిలీ టోకెన్లు జారీ చేసినా లేదా నకిలీ టోకెన్లతో వచ్చినా సంబంధిత వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమలతో పాటు తిరుపతి తిరుపతి జిల్లాలోని ఇతర దేవాలయాలలో భక్తుల సౌకర్యం, శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ యస్.వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడారు. తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా సుమారు 3000 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తిరుమలలో రియల్ టైమ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సీసీ కెమెరాలతో, తిరుపతిలోని బస్టాండ్, అలిపిరి, శ్రీవారి మెట్లు తదితర ముఖ్య ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతున్నట్లు వెల్లడించారు. ఈ సంవత్సరం మొదటి మూడు రోజులకు భక్తులకు ఎలక్ట్రానిక్ డిప్ విధానం ద్వారా టోకెన్లు జారీ చేయడం జరిగిందని, దీనిని ఆసరాగా చేసుకుని కొందరు నకిలీ టోకెన్లు జారీ చేసి భక్తులను మోసం చేస్తున్నారని తెలిపారు. నకిలీ టోకెన్లతో వచ్చిన భక్తులకు అనుమతి ఉండదని, నకిలీ టోకెన్లు ఇచ్చినవారిపైనా, తీసుకొచ్చిన వారిపైనా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 30.12.2025 నుండి 01.01.2026 వరకు ఎలక్ట్రానిక్ డిప్ ద్వారా టోకెన్ పొందిన భక్తులు తప్పనిసరిగా నిర్దిష్ట సమయం, నిర్దిష్ట ప్రదేశానికి మాత్రమే హాజరు కావాలని సూచించారు. భక్తులు సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని, టీటీడీ అధికారిక మాధ్యమాల ద్వారా మాత్రమే సమాచారం తెలుసుకోవాలని తెలిపారు, తప్పుడు సమాచారం ప్రచారం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రవిమనోర చారి (శాంతి భద్రత), శ్రీనివాసులు (పరిపాలన), డిఎస్పీలు వెంకటనారాయణ (యస్బి) బక్షవచలం (తిరుపతి), రామకృషా? చారి (ట్రాఫిక్), రమణారావు (డీసీఆర్ బీ) చందరశేఖర్ (ఏఆర్) మధ్యచారి, శ్రీ విక్రమ్ ఎస్బీ సిఐ, ఆర్ఐ హరికృష్ణ పాల్గొన్నారు.

## రంగినేనికి హార్థిక శుభాకాంక్షలు

**- తెలుగుదేశం నేత నింద్ర సుధాకర్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడును ఎంపికచేసిన నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మినిస్టర్ నారా లోకేష్ , శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుదీర్ రెడ్డిలకు తెలుగుదేశం పార్టీ నేత నింద్ర సుధాకర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రంగినేని చెంచయ్య నాయుడు మరిన్ని ఉన్నతమైన పదవులు అలంకరించాలని కోరారు.

# భాష్యంలో స్పోర్ట్స్ మీట్ విజయవంతం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తుమ్మలగుంట క్రీడా మైదానం వేదికగా భాష్యం విద్యా సంస్థల చైర్మన్ రామకృష్ణ ఆదేశాల మేరకు భాష్యం క్యాంపస్‌లో ఇంట్రా బ్రాంచ్ ఒలంపిక్ జోనల్ స్పోర్ట్స్ మీట్ విజయవంతంగా నిర్వహించారు. ఈ మేరకు క్రీడా పోటీలను భాష్యం జోనల్ ఇన్చార్జి లక్ష్మణ్, జిల్లా క్రీడ ప్రాధికారిక సంస్థ అధికారి శశిధర్ బుధవారం క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి క్రీడలను ప్రారంభించారు. విద్యారంగంలో నిరంతర విజయాలను సాధిస్తున్న భాష్యం క్యాంపస్లు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తోంది. ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు మానసిక బలం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అనంతరం క్రీడల్లో భాగంగా విద్యార్థులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఇందులో మదనపల్లి, పుంగనూరు, నెల్లూరు, వేంకటగిరి, శ్రీకాళహస్తి, తిరుపతి, బృందాలు క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో ఫైనల్ కి మదనపల్లి, తిరుపతి పోటీ పడగా తిరుపతి బృందం సభ్యులు గెలుపొందారు. విజేతలకు జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులకు బహుమతులను, కప్, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ బ్రాంచ్‌ల ప్రిన్సిపాల్స్, వ్యాయామ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## క్యాట్ ఫలితాల్లో కౌటిల్య విద్యార్థుల ప్రతిభ


**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఇటీవల విడుదలైన జాతీయ స్థాయి కామన్ అడ్మిషన్ టెస్ట్ (క్యాట్) ఫలితాలల్లో ఎమ్మార్ పల్లిలోని కౌటిల్య సంస్థ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ ర్యాంకులు సాధించారని డైరెక్టర్ శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు టాప్ సోర్క్ సాధించిన విద్యార్థులు ఆయన బుధవారం ఘనంగా సన్మానించి, బహుమతులను అందజేశారు. గత 15 ఏళ్లుగా తమ సంస్థ విద్యార్థులకు ఉత్తమ శిక్షణ అందించి జాతీయ స్థాయి ర్యాంకులు సాధిస్తోందని తెలిపారు.




# రేపు సీఎం తిరుపతి రాక

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న సంప్రదాయ శాస్త్ర విజ్ఞానం, సమకాలీన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం గురించి తెలియచేసే ప్రత్యేక ప్రదర్శనలు ఇందులో నిర్వహిస్తున్నట్లు విజ్ఞాన భారతి జాతీయకార్యదర్శి, సమ్మేళనం కన్వీనర్ కొంపెల్ల సుబ్బరాయ శాస్త్ర తెలిపారు. తిరుపతి వేదికగా నిర్వహించే ఈ సమ్మేళనంలోశాస్త్ర సాంకేతిక రంగాలలో నూతన ఆవిష్కరణలకి సంబంధించి డిఆర్డిఓ, సియస్ ఐఆర్, ఎన్ఐఎఫ్, ఎంపిసిఎస్టి, ఎస్ఆర్ ఎస్సి, పీఎఫ్సి వంటి ప్రతిష్ఠాత్మక శాస్త్ర పరిశోధన సంస్థలు సమ్మేళనంలో భాగంగా ఏర్పాటు చేసే సైన్స్ అండ్ టెక్నాలజీ ఎక్స్ పోలో పాల్గొంటాయన్నారు. ఈ సమ్మేళనంలో శాస్త్రసాంకేతిక రంగాలలోని నూతన ఆవిష్కరణలు, భారతీయ విజ్ఞానవైభవం గురించి పరిశోధనాత్మకమైన ఆలోచనాత్మకమైన అనేక సదస్సులు జరుగనున్నాయని తెలిపారు.



## రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించిన టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని గణేష్‌పురం పంచాయతీ లక్ష్మీపురం ఏఏడబ్ల్యూ సమర శత సేవా ఫౌండేషన్ శ్రీతిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని నిర్మించారు. ఈ ఆలయాన్ని టిటిడి చైర్మన్ డి.ఆర్.నాయుడు బుధవారం సందర్శించారు. గ్రామానికి వచ్చిన బిఆర్.నాయుడుకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామస్తులు ఆలయానికి కావలసిన గొడుగులు పూజా సామాగ్రిని టిటిడి చైర్మన్‌ను కోరారు. బిఆర్ నాయుడు మాట్లాడుతూ ఆలయాని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని గ్రామస్తులు హామీ ఇచ్చారు. టిటిడి సహకారంతో సుమారు 5000 దేవాలయాలను ఏర్పాటు చేస్తామని ప్రతి దేవాలయానికి ఐదు లక్షలు నుంచి 20 లక్షలు వరకు ఖర్చు చేస్తామని తెలిపారు. అనంతరం పలువురు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

## బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎంపిక

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా నూతన కమిటీ ప్రతినిధులను ఎంపిక చేసినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్రావు తెలిపారు. ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతికుమార్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సంఘం ప్రక్షాళనలో భాగంగా ఈ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎం.రఘుపతి, రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఆర్కే. యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధిగా కల్లూరు నాగరాజు గౌడ్, తిరుపతి జిల్లా నూతన అధ్యక్షుడుగా కుంభం లోకయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా మధు మార్గాచారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ప్రతినిధులకు రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్రావు నియామక పత్రాలు అందజేశారు.



# బాబోయ్.. చలి చంపేస్తుంది..



**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోట రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత పెరుగుతుండటంతో జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో దట్టమైన పొగమంచు కనిపిస్తోంది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు ఇదివరకు ఎన్నడులేని రీతిలో నమోదవుతున్నాయి. తీవ్రమైన చలితో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెల్లూరు జిల్లాలో ఇటీవల వరుస అల్పపీడనాలతో పాటు వాతావరణంలో పలు మార్పులు చోటుచేసుకోవడంతో సాధారణం కన్నా కూడా శీతల వాతావరణమే కనపడుతోంది. మొన్నటి వరకు సూర్యాస్తమయం, సూర్యోదయ వేళల్లో కొద్దిసే పు ఉన్న చలి తీవ్రత ప్రస్తుతం రోజంతా కనిపిస్తోంది. సాధారణ గది ఉష్ణోగ్రత 27 డిగ్రీలు సెల్సియస్ కాగా.. జిల్లాలోని పలు ప్రాంతంలో సోమవారం, మంగళవారం మధ్యాహ్న సమయంలో కూడా 20 డిగ్రీ ల నుండి 25 డిగ్రీల వరకు మాత్రమే ఉష్ణోగ్రత నమోదైంది. దాదాపు 5 డిగ్రీలు తక్కువ నమోదవుతుండడంతో ప్రజలు అసౌకర్యానికి లోనవుతున్నారు. పలమనేరు నియోజకవర్గం వి.కోట మండలంలో రోజురోజుకూ వాతా వరణం అతి శీతలంగా మారుతోంది. మరోవైపు పొగమంచు కమ్ముకుంటోంది. ఉదయం 9:30 గంటల వరకు కూడా ఈ మంచు వీడడం లేదు.దీంతో వాహనాల రాకపోకలకు కూడా తీవ్ర అంత రాయం కలుగుతోంది. ముఖ్యంగా ప్రయాణ సమయంలో ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదాల బారిన పడే పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇక వి.కోట పట్టణ ప్రాంతాలను మినహాయించి గ్రామీణ ప్రాంతాల్లో మరింత శీతల వాతా వరణం ఉంటుండడంతో చలి మంటలు వేసుకోవడం ప్రారంభించారు. శీతల వాతావరణం కారణంగా ప్రజలకు, ముఖ్యంగా వృద్ధులకు, పిల్లలకు ఆరోగ్య సమస్యలు తప్పడం లేదు. పొంచి ఉన్న వాహనాల ప్రమాదంప్రస్తుత కాలంలో వాహనాల ప్రమాదం ప్రధాన సమస్యగా మారుతోంది. సాధారణ పరిస్థితుల్లో ప్రయాణాలకు, పొగ మంచు వేళల్లో ప్రయాణాలకు ఎంతో తేడా ఉంటుంది. ఈసమయంలో దట్టంగా అలముకున్న మంచు వల్ల వాహనాలు నడిపే వారికి ఎదురుగా వచ్చే వాహనాలతో పాటు రహదారి పక్కనే విశ్రాంతి కోసం నిలిపి ఉంచిన వాహనాలు కనిపించకపోవడం ప్రధాన సమస్య. పొగమంచుతో పాటు అధిక వేగం,ఓవర్టేక్ చేయాలని ప్రయత్నించడం కూడా అధిక శాతం ప్రమాదాలకు కారణంగా మారుతోంది. ఈ సమయాల్లో వాహనాలు నడిపే వారు అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఇటు రవాణా శాఖ అధికా రులతో పాటు అటు పోలీసులు కూడా చెబుతున్నారు. ముఖ్యంగా సొంత కార్లు, ద్విచక్రవాహనాలపై వెళ్లేవారు సాధ్యమైనంత వరకు అర్ధరాత్రి దాటిన తర్వాత,తెల్లవారుజామున ప్రయాణాలు మానుకోవడం మంచిదని అధికారులు చెబుతున్నారు.రైతులకు తప్పని ఇక్కట్లువాతావరణం అనుకూలంగా ఉంటే పంట బాగా పండు తుంది. శీతల వాతావరణం కారణంగా ఏర్పడుతున్న పొగ మంచుతో పలమనేరు నియోజకవర్గంలో వి.కోట మెజారిటీ పంటలు బీన్స్, టమోటో, ఆలుగడ్డ, క్యాబేజ్, మిరప, క్యాప్సికం, వరి, స్వీట్ కార్న్, ఆకుకూరలు చేసిన రైతులు ఇబ్బం దులను ఎదుర్కొంటున్నారు. చలి వాతావరణం కారణంగా తెగుళ్ల అధికంగా సోకే సమస్య ఉండడంతో పురుగుమందులు అధికంగా వాడాల్సి వస్తోందని, ఖర్చు పెరుగుతోందని వారంటున్నారు. ఇక ఆక్వా రైతుల ఇబ్బందులైతే చెప్పనలవి కాదు. ప్రస్తుతం పలమనేరు నియోజకవర్గం వి.కోట కొనసాగుతున్న శీతల వాతావరణం రైతులకు పంటలు పండించుకోవడానికి అనుకూలంగా లేదు. సమస్యతో పాటు వైరస్ల సమస్యతో పంట చేసిన మొక్కలు చనిపోతున్నాయని, దీంతో పాటు అనుకున్నంత ఎదుగుదల కూడా ఉండడం లేదని రైతులు వాపోతున్నారు. వృద్ధులకు, పిల్లలకు ఆరోగ్య సమస్యలువేడి వాతావరణంలో సూక్ష్మ జీవులు నశిస్తాయి. అయితే చలికాలం వచ్చిందంటే పలు రకాల జబ్బులకు కారణమయ్యే సూక్ష్మ జీవులకు, వైరస్లకు పండగే. తమ సంతతిని యధేచ్ఛగా వృద్ధి చేసుకుని ప్రజలను రకరకాలుగా ఇబ్బందులు ఇబ్బందులకు గురి చేస్తూ ఉంటాయి.దోమలు కూడా శీతల కాలంలో విజృంభిస్తాయి. వీటన్నింటి కారణంగా నియోజకవర్గం వి.కోట మండల ప్రజలకు డెంగ్యూ, మలేరియా తదితర జ్వరాలతో పాటు వైరస్‌ల కారణంగా గుర్తుతెలియని విష జ్వరాలు వస్తున్నాయి.ముఖ్యంగా రోగ నిరోధక శక్తి తక్కు వగా ఉండే వృద్ధులు,పిల్లలను ఈ వైరస్ జ్వరాలు అటాక్ చేస్తూ ప్రాణాంతకంగా పరిణమిస్తున్నాయి. దీంతో నియోజకవర్గంలో కాకుండా వి.కోట పట్టణంలో ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కూడా జ్వర పీడితులతో కిటకిటలాడుతున్నాయి.వృద్ధులు,పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకో వాలని వైద్య ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఉన్ని దుస్తులకు పెరిగిన డిమాండ్వాతావరణంలో రోజురోజుకూ పెరుగుతున్న శీతల పరిస్థితి జనవరి నెలాఖరు వరకు ఉండనుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం కూడా ఉందని వారంటున్నారు. చలి తీవ్రత పెరగడంతో రక్షణ దుస్తులకు అంటే స్వెటర్లకు,ఉన్ని దుస్తులు,శాలు వాలకు డిమాండ్ పెరిగింది. వి.కోట, పలమనేరు, బైరెడ్డి పల్లి, పెద్దపంజాణి, గంగవరం పట్టణాల్లోని పలు ప్రాంతాల్లో రహదారుల పక్కనే ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు ఏర్పాటు చేసిన వీధి దుకాణాల్లో కొనుగోళ్లు జోరుగా సాగుతున్నాయి. కొంత ఆర్థిక స్థోమత కలిగిన వారు షోరూంలో బ్రాండెడ్ ఉన్ని దుస్తులను కొనుగోలు చేసి వినియోగిస్తున్నారు.మరి కొంతమంది ఇళ్లలో వృద్ధులు ఉన్న వారు దుకాణాల్లో హీటర్లను కొనుగోలు చేసి తమ ఇళ్లలో వినియోగిస్తూ పెద్దల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకుంటుండడం చలి తీవ్రతను తెలియజేస్తుంది.

# ప్రజా రవాణా శాఖ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

**ఎన్ఎంయు జిల్లా కార్యదర్శి బిఎస్. బాబు**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** జిల్లాలోని ప్రజా రవాణా శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిఎస్.బాబు కోరారు. ఈ మేరకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం తిరుపతి కలెక్టరేట్లోని ఏఓకు సఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వినతి పత్రం రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బిఎస్.బాబు మాట్లాడుతూ జిల్లాలోని ప్రజా రవాణా శాఖ ఉద్యోగులలో అశాంతి అలజడి నెలకొందని దీంతో ప్రగతికి విఘాతం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని ప్రజా రవాణా శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరితో ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. జిల్లాలో ప్రజా రవాణా శాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సానుకూలంగా పరిష్కరించే దిశగా చొరవ చూపి ఉద్యోగులకు న్యాయం చేయాలని బిఎస్ బాబు కోరారు. ఉద్యోగులు చేస్తున్న నిరసన పై ప్రజా రవాణా శాఖ అధికారులు సానుకూలంగా స్పందించి పరిష్కరించే దిశగా చొరవ చూపాలన్నారు. స్త్రీ శక్తి పథకం జిల్లాలో 100% అమలవుతోందని, అందుకు అనుగుణంగా ఉద్యోగులను బస్సులను ఏర్పాటు చేయాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఎన్ఎంయు జిల్లా అధ్యక్షులు డివిఆర్ కుమార్, జిల్లా అసిస్టెంట్ సెక్రటరీ ఆర్ముగం, జాయింట్ సెక్రటరీ డిహెచ్ కుమార్ నాగేశ్వరరావు జానకిరామ్ తిరుపతి డిపో గోరువాధ్యక్షులు భాస్కర్ చైర్మన్ చంద్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దినకర్ పద్మనాభం కమిటీ మంగళం డిపో అలిపిరి డిపో తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఎస్వీ వెటర్నరీ కళాశాల విద్యార్థి సస్పెండ్

**దాడి ఘటనపై పోలీస్ స్టేషన్లో అధికారులు ఫిర్యాదు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తోటి విద్యార్థులపై బయట వ్యక్తుల ద్వారా దాడులకు పాల్పడిన విద్యార్థి కళాశాల నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు శ్రీవేంకటేశ్వర వెటర్నరీ యూనివర్శిటీ అసోసియేట్ డీన్ డాక్టర్ జగపతి రామయ్య బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. ఎస్వీ వెటర్నరీలోని సీవీఎస్సీ విద్యార్థులపై బివిఎస్సి మొదటి సంవత్సరం చదువున్న జశ్వంత్(ఐడి నంబరు టీవీ. 202521 మంగళవారం రాత్రి బయట వ్యక్తులతో తీసుకొచ్చి తోటి విద్యార్థులపై దాడికి పాల్పడ్డాడు. దీంతో బాధిత విద్యార్థులు జశ్వంత్ దాడిపై యూనివర్శిటీ అధికారులకు ఫిర్యాదు చేశారు. కళాశాల అధికారుల ద్వారా విచారించిన అసోసియేట్ డీన్ తోటి విద్యార్థులపై దాడికి పాల్పడి జశ్వంత్‌ను శుక్రవారం నుంచి తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు సస్పెండ్ చేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేశారు. జశ్వంత్‌పై సస్పెండ్ విధించడంతో విద్యార్థిని తరగతులకు హాజరు కావడానికి అనుమతించొద్దని అధ్యాపకులను ఆయన ఆదేశించారు. అదే విధంగా బయట వ్యక్తులు యూనివర్శిటీలోకి వచ్చి, విద్యార్థులపై దాడికి పాల్పడటంతో అధికారుల యూనివర్శిటీ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు సైతం కేసును దర్యాప్తు చేస్తున్నారు.




# వైకుంఠ ఏకాదశి దర్శనం కల్పించడంలో సామాన్య భక్తులకు పెద్దపీట

**జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్**

**టికెట్లు కేటాయించిన భక్తులు సమయానికే దర్శనానికి రావాలి**

**జిల్లా ఎస్.పి సుబ్బారాయుడు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వైకుంఠ ఏకాదశి దర్శనం కల్పించడంలో సామాన్య భక్తులకు పెద్ద పీట వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుధువారం వైకుంట ఏకాదశిలో భాగంగా తీసుకున్న భద్రతా ఏర్పాట్ల పై జిల్లా ఎస్పీతో కలిసి మీడియా మిత్రులతో మీడియా సమావేశం నిర్వహించిన కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేదీ వరకు పది రోజుల పాటు వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులందరికీ వైకుంఠ ద్వారదర్శనం సక్రమంగా కల్పించేందుకు టీటీడీతో పాటు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని చెప్పారు. వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై రెండు రోజుల క్రితమే జిల్లా ఇన్‌చార్జి మంత్రి రెవెన్యూ శాఖ మంత్రి, దేవాదాయశాఖ మంత్రి, రాష్ట్ర హోంశాఖ మంత్రి కలిసి తిరుపతిలో టీటీడీ అధికారులతో పాటు జిల్లా యంత్రాంగంతో సమీక్ష సమావేశం నిర్వహించారని తెలిపారు. అంతకుముందే టీటీడీ జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పలు సమీక్షలు నిర్వహించాయని పేర్కొన్నారు. పది రోజులు జరగనున్న వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనాల్లో భాగంగా మొదటి మూడు రోజులు ౧ ద్వాదశి, ఏకాదశి, త్రయోదశి రోజుల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని తెలిపారు. టీటీడీ ప్రవేశపెట్టిన ఈ లింక్ పోర్టల్ ద్వారా దేశవ్యాప్తంగా సుమారు 25 లక్షల మంది భక్తులు దర్శన టికెట్లు పొందినట్లు చెప్పారు. అలాగే దేవాదాయ శాఖ మంత్రి పది రోజుల దర్శనాల్లో సుమారు 90 శాతం సామాన్య భక్తులకు అవకాశం కల్పించామని, వీఐపీ వీవీఐపీ దర్శనాలకు 10 శాతం కన్నా తక్కువగా మాత్రమే అవకాశం ఇచ్చామని వెల్లడించినట్లు తెలిపారు. టీటీడీ సామాన్య భక్తులకే ప్రాధాన్యం ఇస్తూ దర్శన సమయాన్ని ఎక్కువగా కేటాయించిందన్నారు. స్థానిక భక్తులకు కూడా దర్శన సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. తిరుపతి పట్టణంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, శానిటేషన్ ఏర్పాట్లు కూడా పటిష్టంగా చేపట్టామని చెప్పారు. టూ వీలర్, ఫోర్ వీలర్ వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేసి భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వైకుంఠ ద్వార దర్శన టికెట్లు కలిగిన భక్తులు సులభంగా తిరుమల చేరుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. భద్రతా చర్యల్లో భాగంగా పది రోజుల పాటు సుమారు 3,000 మంది పోలీసు సిబ్బందిని నియమించామని, ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిరంతర నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేదీ వరకు జరగనున్న వైకుంఠ ఏకాదశి ద్వార దర్శన ఏర్పాట్లలో భాగంగా తిరుమల–తిరుపతి ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. టీటీడీ ప్రవేశపెట్టిన ఈ లింక్ ద్వారా టికెట్లు పొందిన భక్తులకు రోజుకు 60,000 మందిని దర్శనానికి అనుమతిస్తున్నట్లు చెప్పారు. టికెట్లు పొందిన భక్తులు తమకు కేటాయించిన తేదీ సమయంలోనే దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. తిరుపతిలోని బస్టాండ్, రైల్వే స్టేషన్, అలిపిరి, శ్రీవారి మెట్లు, స్థానిక దేవాలయాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని తెలిపారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా డ్రోన్లు, సీసీ కెమెరాల సహాయంతో నిరంతర నిఘా కొనసాగుతుందని చెప్పారు. టీటీడీ లింక్ ద్వారా దేశవ్యాప్తంగా టికెట్లు పొందిన భక్తులకు అవగాహన కల్పించడంలో మీడియా మిత్రులు సహకరించాలని కోరారు. భక్తులు తమకు కేటాయించిన సమయానికే రావాలని, అలా చేస్తే రద్దీ తగ్గి ప్రశాంత వాతావరణంలో దర్శనం చేసుకోవచ్చని తెలిపారు. రద్దీ దృష్ట్యా పార్కింగ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, ఆర్టీసీ బస్టాండ్ రైల్వే స్టేషన్‌ల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వస్తున్న భక్తులు స్థానిక తిరుపతి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వైకుంఠ ద్వార దర్శనం పేరిట కొందరు వ్యక్తులు మోసాలకు పాల్పడుతున్నారని, టోకెన్లను ఇతరులకు ఇచ్చే ప్రయత్నాలు చేయరాదని హెచ్చరించారు. టోకెన్ స్లాట్ అలాట్ అయిన భక్తులు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు లేదా గుర్తింపు పత్రాలు వెంట తీసుకురావాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మకుండా, అధికారిక మీడియా మరియు వెబ్‌సైట్ల ద్వారా వచ్చే సమాచారాన్ని మాత్రమే నమ్మాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# డ్రగ్స్ జోలికి వెళితే భవిష్యత్తే నాశనం : డీఎస్పీ సాయినాథ్

**గుడిపాల, మేజర్‌న్యూస్:** యువత తప్పుదారుల్లోకి వెళ్లకుండా సరైన మార్గనిర్దేశం చేయాలనే ఉద్దేశంతో గుడిపాల పరిధిలోని డిగ్రీ కళాశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వీక్లీ షెడ్యూల్‌లో భాగంగా ఈ కార్యక్రమంలో చిత్తూరు డీఎస్పీ సాయినాథ్, వెస్ట్ సర్కిల్ సీఐ శ్రీధర్ నాయుడు మరియు గుడిపాల ఎస్ఐ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ సాయినాథ్ మాట్లాడుతూ, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును పూర్తిగా నాశనం చేస్తుందని హెచ్చరించారు. యాక్ట్ ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు ఉంటాయని, ఒక్కసారి కేసు నమోదైతే చదువు, ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటాయని స్పష్టం చేశారు. మహిళలపై




జరుగుతున్న నేరాలపై అవగాహన కల్పిస్తూ, మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. వేధింపులకు పాల్పడితే చట్టం ఎంత కఠినంగా స్పందిస్తుందో విద్యార్థులకు వివరించారు. అలాగే సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం వల్ల ఎదురయ్యే ప్రమాదాలపై ప్రత్యేకంగా సూచనలు చేశారు. ఎలోప్మెంట్ కేసుల వల్ల ఎదురయ్యే చట్టపరమైన సమస్యలు, కుటుంబాలకు కలిగే మానసిక వేదన గురించి వివరించారు. రోడ్డు భద్రతపై మాట్లాడుతూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి. నిర్లక్ష్యం వల్ల జరిగే ప్రమాదాలు అనేక కుటుంబాలను రోడ్డున పడేస్తున్నాయని హెచ్చరించారు. ఏ సమస్య వచ్చినా పోలీస్ స్టేషన్‌ను భయపడకుండా సంప్రదించాలి" అని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమానికి కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు చురుకుగా పాల్గొని మంచి స్పందన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపకుల లోకేష్ రెడ్డి, ట్రైనింగ్ ఎస్సై అశోక్ కుమార్, కళాశాల అధ్యాపకులు అర్జున్, విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరుకు ప్రాధాన్యం

**-ఆర్డిఎస్ఎస్ పనులు వేగవంతం**
**-సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి**

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని 9 జిల్లాల్లో వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరుకు ప్రాధాన్యతనివ్వాలని ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి సూచించారు. ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి వీడియో కాన్ఫరేన్స్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండి మాట్లాడుతూ..ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 45 వేల వ్యవసాయ విద్యుత్ సర్వీసులను మంజూరు చేయడం జరిగిందని, ఈ డిసెంబర్ 31వ తేదీలోగా మరో 5 వేల వ్యవసాయ విద్యుత్ సర్వీసులను విడుదల చేయడం ద్వారా 50 వేల సర్వీసుల మార్కును చేరుకోవాలని అధికారులకు సూచించారు. ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో విద్యుత్ పంపిణీ పునర్వ్యవస్థీకరణ పథకం (ఆర్డిఎస్ఎస్) పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ పథకం కింద అభివృద్ధి పనులను త్వరితగతన పూర్తి



చేయడం ద్వారా వినియోగదారులకు మరింత నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. సంస్థ పరిధిలో సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు వీలుగా రూఫ్ టాప్ సోలార్ సిస్టం పై వినియోగదారుల్లో అవగాహనను పెంపొందించాలని సిఎండి సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పి.అయూబ్ ఖాన్,కే. గురవయ్య,కే.రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జే. రమణాదేవి,కె.ఆదిశేషయ్య,పీహెచ్. జానకిరామ్,ఎం.మురళి కుమార్,పి. సురేంద్ర నాయుడు, జనరల్ మేనేజర్లు కృష్ణారెడ్డి, విజయన్,రామచంద్ర రావు, చక్రపాణి, శ్రీనివాసులు,భాస్కర్ రెడ్డి, సూపరింటెండింగ్ ఇంజనీర్లు చంద్రశేఖర రావు,రాఘవేంద్రరావు, రమణ, ఇస్మాయిల్ అహ్మద్,శేషాద్రి శేఖర్,ప్రదీప్ కుమార్,సుధాకర్, సంపత్ కుమార్, సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్ :** బీసీ సంక్షేమ సంఘం ప్రక్షాళనలో భాగంగా బుధవారం విజయవాడ లోని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయం నందు రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర



క్రాంతి కుమార్ ల ఆధ్వర్యంలో నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఇందులో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మొబ్బినేని రఘుపతి,రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆర్కే యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధిగా కల్లూరు నాగరాజుగౌడ్,తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా కంభం లోకయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా మార్గాచార్యుల మధులను నియమించి వారికి అధికారికంగా నియామక పత్రాలను అందజేశారు.

# పిల్లలందరూ పరిశుభ్రతను, క్రమశిక్షణను అలవాటు చేసుకోవాలి



**తవణంపల్లె మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంగంపల్లె యందు ముస్తాబు కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో, మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ నక్కల ప్రభాకర్ రెడ్డి తల్లిదండ్రుల చేతుల మీదుగా వారి స్వగ్రామంలో ముస్తాబు కార్యక్రమం ఘనంగా ప్రారంబించడం జరిగింది. ముస్తాబు కార్యక్రమం సందర్భంగా గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి ఉన్నత, ప్రాథమిక, అంగన్వాడీ పాఠశాలలకు విరాళంగా అద్దాలు, టవాలు, దువ్వెనలు, సబ్బులు మొదలైనవి ఇచ్చి పిల్లలందరూ పరిశుభ్రతను, క్రమశిక్షణను అలవాటు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి, ఇతర ఉపాధ్యాయులు, పీఆర్‌టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్ రెడ్డి, పీఆర్‌టీయు మండల అధ్యక్షులు బాలచంద్రారెడ్డి ముస్తాబు కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో గ్రామస్తులందరూ పాల్గొని ఈ ముస్తాబు రూపకర్త తమ గ్రామస్థుడైనందుకు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. కార్య క్రమానికి హాజరైన వారికి సర్పంచ్ నక్కల రాజేశ్వరమ్మ కృతజ్ఞతలు తెలియజేశారు.

# చోరీ కేసులో నిందితుడి అరెస్టు చేసిన పోలీసులు




**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతి రూరల్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ టి చిన్న గోవిందు తెలిపిన వివరాల మేరకు ఈనెల వతేది తిరుపతి రూరల్ మండలం, రామకృష్ణ నగర్, ఓటేరు నివాసి అయిన ఏ.శ్రీనివాసన్, ఫైనాన్స్ వ్యాపారం చేస్తాడు. తన ఇంటి నుండి మధ్యాహ్నం సుమారు 01:00 గంటలకు బయటకు వెళ్లి, తిరిగి 02:40 గంటలకు ఇంటికి వచ్చేసరికి, ఇంటిలో దాచిన నగదు రూ.1,38,000 బంగారు ఆభరణాలు సుమారు 8 గ్రాములు చోరీకి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు, తిరుపతి జిల్లా ఎస్పి ఎల్ .సుబ్బారాయుడు ఐపీఎస్ ,చంద్రగిరి ఎస్డిపిఓ ప్రసాద్ ఉత్తర్వుల మేరకు, తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్, ఎస్సై శ్రీరాములు ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్ ను ఏర్పాటు చేసినారు. అందులో ప్రసాద్, తిరుపతి రెడ్డి, ఆరిఫ్ ప్రత్యేక బృందంగా ఏర్పడినారు. వారికి రాబడిన సమాచారం మేరకు బుధవారం ఉదయం 09:30 గంటల సమయంలో, తనపల్లి సమీపంలో ముద్దాయి అయిన బద్దనల హరి, వయస్సు (30 ), తండ్రి అప్పన్న, ఇంటి నెంబర్: 205-51/ E సంజయ గాంధి కాలనీ, కొర్లగుంట, తిరుపతి ని అరెస్టు చేసి ముద్దాయి వద్ద నుండి నగదు రూ.50,500లు స్వాధీన పరచుకున్నారు. మిగిలిన నగదు ఎక్కడో పడిపోయింది అని, బంగారు ఆభరణాలను ఒక మహిళకు ఇచ్చినాను అని తెలియజేశాడు. ఈ కేసును విజయవంతంగా ఛేదించినందుకు ఎస్సై శ్రీరాములు ఐ డి పార్టీ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# మణి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపీ

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ఓడూరు గ్రామంలోని బిజెపి నాయకులు బూతు సుబ్రమణ్యం సోదరుడు బూతు మణి ఉత్తరక్రియలలో మాజి ఎంపి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్‌రావు పాల్గొన్నారు. బుధవారం చిల్లకూరు మండలం ఓడూరు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న వెలగపల్లి మణికి నివాళులు అర్పించి బూతు కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో చిల్లకూరు జెడ్పీటిసి మన్నెం శ్రీనివాసులు, బూతు సుబ్రహ్మణ్యం, బిజెపి నాయకులు పాల్గొన్నారు.




# వెలగపల్లిని కలసిన పనబాక కృష్ణయ్య



**గూడూరు, మేజర్‌న్యూస్:** బిజెపి నాయకులు తిరుపతి మాజి ఎంపి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్‌రావుని తెలుగుదేశం నాయకులు పనబాక కృష్ణయ్య మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బుధవారం ఉదయం 16వ నంబర్ జాతీయ రహదారిపై ఉన్న ఎ-5 అతిధి గృహంలో ఉన్న డాక్టర్ వెలగపల్లిని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి పార్టీ నాయకులు చిల్లకూరు జడ్పిటిసి మన్నెం శ్రీనివాసులు, ఎంపీటీసీలు, రిసార్ట్ అధినేత భద్రి గిరి, తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమల తిరుపతి దేవస్థాన పాలకమండలి సభ్యులు పనబాక లక్ష్మి భర్త పనబాక కిష్టయ్య కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురు కొద్ది కూటమి రాజకీయాలపై చర్చించు కోవడం విశేషం.

# ఉరుసు గంధం ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరం మండీ వీధి మసీదు ఉరుసు గంధం ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆవిష్కరించారు. బుధవారం చిత్తూరు ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో



గంధం ఉత్సవాల పోస్టర్లు ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, ఉత్సవ నిర్వాహకులు ఉత్సవాలకు ఎమ్మెల్యేని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ఉత్సవ నిర్వహకులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత వర్సిటీ వేదికగా వాగ్వర్ధినీ పరిషత్ అధ్వర్యంలో ఇటీవల జరిగిన పలు శాస్త్రాల క్విజ్ పోటీలలో వేదిక్ వర్సిటీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపియ్యారు. వచ్చే ఏడాది తమిళనాడు కాంచీపురం వేదికగా జరగనున్న జాతీయ స్థాయి పోటీలల్లో వీరు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా బుధవారం వేదిక్ వర్సిటీ వీసీ రాణి సదాశివమూర్తి, రిజిస్ట్రార్ భాస్కరుడు వివిధ విభాగాలలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన 11మంది విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ టీటీడీ యాజమాన్యం ఆధ్వర్యంలో వేదిక్ వర్సిటీలో నాణ్యమైన విద్యను అందించడంతో జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపికవడం వర్సిటీకి గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా మెంటర్ డాక్టర్ వేదప్రకాష్ పాండేను వారు ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ స్థాయిలో సైతం వేదిక్ విద్యార్థులు ప్రతిభ చూపాలని ఆకాంక్షించి ఆశీర్వదించారు.

# నిరుపేద క్రైస్తవ కుటుంబాలకు నిత్యావసరాలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** నిరుపేద క్రైస్తవ కుటుంబాలకు పొణక ఆదిశేషారెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు మల్లిఖార్జున్‌రెడ్డి క్రిస్మస్ సందర్భంగా నిత్యావసర సరుకులు అందచేశారు. బుధవారం ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో లూథరన్ చర్చి ఆవరణం నందు నిరుపేదలైన 15 క్రైస్తవల కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమరావతి హాస్పిటల్ అధినేత డాక్టర్ రమణయ్య ఆయన సతీమణి నిర్మల పాల్గొన్నారు. తన తండ్రి పొణకా ఆదిశేషారెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు మల్లికార్జున్‌రెడ్డి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని వక్తలు పేర్కొన్నరు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, ట్రెజరర్ కాటూరి శ్రీనివాసులు టీచర్ మామదూరు రాధయ్య, పిడి కరిముల్లా, డివిఎంసి వెంకటేశ్వర్లు, రాము, కెఆర్ ఎం, నవీన్ జయకుమార్ , పోతిరెడ్డి పెంచలయ్య, డిష్ నాగరాజ్ యశ్వంత్, గోల్డ్ షాప్ మల్లికార్జున్, శ్యామ్, అమరయ్య నాయుడు, పిల్లెల శ్రీనివాసులు, సంచి ముని ప్రసాద్, కోట వెంకటేశ్వర్లు, కృషా?రెడ్డి, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



# బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన ఉండాలి

**-ఐసిడిఎస్ సూపర్వైజర్ శివ జ్యోతి**



**గూడూరు, మేజర్‌న్యూస్:** సమాజంలో బాల్యవివాహాల నిర్మూలనపై ప్రతి ఒక్క తల్లిదండ్రులకు అవగాహన ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ శివజ్యోతి పేర్కొన్నారు. బుధవారం గూడూరు మండల పరిధిలోని చెన్నూరు తూర్పువీది అంగన్వాడీ కేంద్రంలో బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ వంద రోజుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ బాలికలకు విద్యతోనే సమాజంలో విలువ ఉంటుందని అందువల్ల ప్రతి ఒక్క తల్లిదండ్రులు చదివించాలన్నారు. అంతే కాకుండా బాల్య వివాహాలను ప్రోత్సహించ రాదని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త జి వి రత్నమ్మ, కిషోర బాలికలు, తల్లులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ దినోత్సవ వేడుకలు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** నగరం లోని స్థానిక సంతపేట లోని బృందావన్ సీనియర్ సెకండరీ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలను పాఠశాల వ్యవస్థాపకులు శైలజ కుమారి పాఠశాల డైరెక్టర్ ప్రియ తేజ అధ్యక్షతన బుధవారం ఘనంగా పాఠశాల ఆవరణలో క్రిస్మస్ టీ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా పాఠశాల విద్యార్థులు ఏసుప్రభు జననం ప్రాముఖ్యత గురించి పాటల రూపంలో, నృత్యాల రూపంలో విద్యార్థులు చాలా చక్కగా ప్రదర్శించి క్రిస్మస్ వేడుకలను అలరించారు. క్రిస్మస్ తాత విద్యార్థులతో కలిసి ఆడుతూ పాడుతూ పిల్లలకు మిఠాయిలు పంచుతూ ఆనందంగా గడిపారు. ఈ వేడుకలలో క్రైస్తవ ఉపాధ్యాయులు ,పాఠశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.




## రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు ముగ్గు చూపాలి

**– ఏపీ ఎంఎస్ఎన్ఈ డైరెక్టర్ చినబాబు**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రైతులు ప్రక ృతి వ్యవసాయం వైపు ముగ్గు చూపాలని ఏపీ ఎం ఎస్ ఎం ఈడైరెక్టర్ చిన్న బాబు సూచించారు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో రైతు సాధికారిక సంస్థ మండలం మహిళా సమైక్య సంయుక్తంగా ప్రక ృతి వ్యవసాయంపై అవగాహన సమావేశం నిర్వహించారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రోత్సహించాలన్నారు ప్రక ృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసే కూరగాయలు పప్పు దినుసులు వినియోగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి ప్రక ృతి వ్యవసాయ శాఖ జిల్లా అదన ప్రాజెక్టు మేనేజర్ పట్టాభిరెడ్డి ఎగ్జిక్యూటివ్ లీడ్ మనోజ్ ఎంఈఓ మార్కండేయనాయుడు ఏవో మమత ఏఎంసి డైరెక్టర్ విజయకుమార్ ఏపీఎం గురుమూర్తి టీం లీడర్ విమల తదితరులు పాల్గొన్నారు.

## ఎంజిఎం స్కూల్ యాజమాన్యం ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఎంజీఎం స్కూల్ నందు క్రిస్మస్ వేడుకలను స్కూల్, కాలేజీ విద్యార్థిని, విద్యార్థులు జీసస్ వేషధారణలో వచ్చి ఆటలు, పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ క్రిస్మస్ ప్రేమ , ఆప్యాయత సహజీవనాన్ని చాటిచెప్పిన జీసస్ క్రీస్తు జన్మ దినాన్ని పురస్కరించుకొని జరుపుకునే క్రిస్మస్ పండుగను యూనివర్సల్ పండగ చేసుకుంటారని అంతేకాకుండా ప్రతి ఒక్కరూ ఒకరినొకరు గౌరవించుకోవాలని, ప్రేమకు ప్రతిరూపంగా క్రిస్మస్ వేడుకలను శత్రువును కూడా ప్రేమించాలని చెప్పిన జీసస్ మాటలను కూడా ఈ సందరరేగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ ఎంజీఎం స్కూల్ హెడ్మాస్టర్ ముని రత్నం నాయుడు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయయే తర సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నమయ్య సాహిత్యం పై జాతీయ సదస్సు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ ఆర్ట్స్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు అన్నమయ్య సాహిత్యంపై జాతీయ సదస్సు నిర్విహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సదస్సుకు సంబంధించిన పోస్టర్లను ఆయన అధ్యాపకులతో కలిసి బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పలు ప్రాంతాల నుంచి అధ్యాపకులు, నిపుణలు, టీటీడీ అధికారులు పాల్గొంటారని తెలిపారు.

## ఘనంగా ఎమ్మెల్యే థామస్ పెళ్లిరోజు వేడుకలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్, శాంతా రెడ్డిల వివాహ వేడుకలను బుధవారం తెలుగు దేశం పార్టీ నాయకులు మండలంలో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన వెదురుకుప్పంలో టిడిపి శ్రేణుల మధ్య మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అదేవిధంగా ఆళ్ళమడుగులో సింగిల్ విండో చైర్మన్ బోడి రెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున టపాకాయలు కాల్చారు. అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ చంగల్రాయిరెడ్డి, టిడిపి నాయకులు దామోదర్ రెడ్డి, బిఎం రవి, రాజశేఖర్ వర్మ, వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రూ.66 లక్షల సిమెంట్ రోడ్డుకు భూమి పూజ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ చొరవతో వెదురుకుప్పం మండలం బొమ్మైపల్లి ఎస్టీ కాలనీకి 66 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డును మంజూరు చేయించారు. ఎమ్మెల్యే పెళ్లిరోజు సందరరేగా టిడిపి పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళి పనులకు భూమి పూజ చేశారు కార్యక్రమంలో మండల హౌసింగ్ ఏఈ ప్రభాకర్, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## భవిత విద్యార్థులకు వాటర్ బాటిల్స్ వితరణ



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని భవిత కేంద్రం నందు ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ఎంఈఓ రెడ్డన్న శెట్టి ఆధ్వర్యంలో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఉపాధ్యాయులు చెన్నారాయప్ప ,మధుమేగా తన కుమార్తె జ్ఞాపకార్థం విద్యార్థులందరికీ ఉచితంగా వాటర్ బాటిల్స్ అందజేయడం జరిగింది. ఈ సందరరేగా ఎంఈఓ రెడ్డన్న శెట్టి మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న ఇలాంటి దాతలను అభినందించాల్సిన అవసరం ఉందన్నారు . ఈ కార్యక్రమంలో వెంకటరమణ, అరుణ, సీఆర్పీలు నారాయణస్వామి,మహబూబ్ బాషా, చిత్ర తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులు మోసపూరిత ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– జిల్లా కన్స్యూమర్ కమిషన్ ఇంచార్జి ప్రెసిడెంట్ సలీం**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వినియోగదారుల హక్కులు, చట్టాల గూర్చి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కన్స్యూమర్ కమిషన్ ఇంచార్జ్ ప్రెసిడెంట్ సలీం పేర్కొన్నారు, బుధవారం చిత్తూరు పట్టణం లోని కన్నన్ కళాశాల ఆవరణలో జాతీయ వినియోగదారుల రక్షణ చట్టం 2025 సందరరేగా సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో డీఎస్ఓ శంకర్, ఎస్ఎస్పిఓ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి సలీం మాట్లాడుతూ మోస పూరిత ప్రకటనలపట్లవినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, వినియోగదారుల సంక్షేమం కోసం వారికి అవగాహన కల్పించడం కోసం వారి హక్కులను గుర్తు చేయడం కోసం ప్రతి ఏటా డిసెంబర్ 24వ తేదీన జాతీయ వినియోగదారుల దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు.2025 సంవత్సరంలో డిజిటల్ న్యాయం ద్వారా సమర్థవంతమైన వేగవంతమైన తొలగింపు అనే థీమ్తో మార్గ నిర్దేశం జారీ చేశారు.ప్రతి వస్తువు కొనుగోలు పై బిల్లు ను కచ్చితముగ పొంది మీకు ఉన్న అధికారాన్ని పొందాలి అని తెలియజేశారు. జిల్లా కమిషన్ నందు 50లక్షల వరకు పిర్యాదు చేయవచ్చు అలాగే 2కోట్ల వరకు రాష్ట్ర కమిషన్ కు పిర్యాదు చేసి సత్వర న్యాయం పొందవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ రమాదేవి కన్నన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ మౌలా ,,కన్నన్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోమల పివికేఎన్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ నాగేంద్ర అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ చిత్తూరు సప్ప శ్రీనివాస్ ఏవో డిటిసి ఈ చక్రపాణి చిత్తూర్ అర్బన్ తహసిల్దార్ కులశేఖర్ చిత్తూరు రూరల్ తహసిల్దార్ బి కళ్యాణి సమగ్ర శిక్ష అసిస్టెంట్ కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ బి మధుసూదన్ నాయుడు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్ చిత్తూరు బి అరుణ్ కుమార్ ఏవో డిటిసి పి చక్రపాణి యాదమరి బంగారుపాలెం పులిచర్ల ఐరాల జిడి నెల్లూరు నగరి కన్స్యూమర్ వాలంటీర్ ఆర్గనైజేషన్ మెంబర్స్ బిఎస్ఎన్ఎల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బిఎస్ కన్నన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలపై ముఖ్యమంత్రికి వినతి

**గూడూరు, మేజర్ న్యూస్**



జిల్లాలోని గూడూరు, వెంకటగిరి నియోజకవర్గాలకి సంబంధించిన పలు ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎంఎల్సీ కళ్యాణ చక్రవర్తి వినతిపత్రాలు అందచే శారు. ఈ సందరరేగా ఎంఎల్సీ జిల్లా లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధి అవసరాలు, పరిపాలనా అం శాలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చి, తగిన చర్యలు తీసుకోవా లని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో నిరంతర సమన్వయం కొనసాగుతుందని ఎమ్మెల్సీ తెలిపారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** బాల్య వివాహాలను అరికట్టాలని నాయుడుపేట సిడిపిఓ ఉమామహేశ్వరీ అన్నారు. బాల్య వివాహల వివాహ రహిత 100 రోజుల కార్యక్రమంలో భాగంగా మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెంబేడు నందు బాల్య వివాహల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాల్యవివాహాలను అరికట్టడంలో అధికారులు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు.18 సంవత్సరాల వయసు నిండకముందు పెళ్లిలు చేయడంతో సంసార జీవితాన్ని మోయలేక ఎన్నో అనర్థాలకు దారి తీస్తుందన్నారు. బాలికలకు బలవంతంగా వివాహాలు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ సూపెర్వైసర్ సాయి లక్ష్మి పాఠశాల ఉపాధ్యాయని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తుల సౌకర్యార్థం కూటమి ప్రభుత్వ లక్ష్యం



**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు శాసనసభ్యులు ఎన్.అమర్నాథరెడ్డి ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ, పలమనేరు యార్డు నందు ప్రస్తుతం ఉన్న మరుగుదొడ్లు (సులబ్ కాంప్లెక్స్) కాక చింతపండు వ్యాపారస్తులకు వారి వ్యాపార ప్రాగణం నందు నూతన మరుగుదొడ్లు నిర్మించవలసినదిగా కోరుతూ ఏఎంసి చైర్మన్ కె.రాజన్న కు విన్నతిపత్రం అందజేసిన చింతపండు వ్యాపారస్థులు. వెంటనే వారి వ్యాపార ప్రాగణంను పరిశీలించిన చర్యలు చేపడుతామని చెప్పిన ఏఎంసీ చైర్మన్ రాజన్న తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి కార్యదర్శి వి.సంజీవ కుమార్, తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు అత్యాధునిక మొబైల్ ఫోన్లు అందించిన కూటమి ప్రభుత్వం

**– అంగన్వాడి కార్యకర్తలకు సెల్ ఫోన్లను అందజేసిన ఎమ్మెల్యే**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్ :** మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తుందని, అందులో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలకు నూతన శాంసంగ్ 5జి మొబైల్స్ పోన్లు అందిస్తున్నామని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు.

బుధవారం చంద్రగిరి నియోజకవర్గంలోని 348 మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు నూతన శాంసంగ్ 5జి మొబైల్ ఫోన్లను ఎమ్మెల్యే నాని చేతుల మీదుగా అందజేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ,మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా సంక్షేమం, పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్లులకు 5జి మొబైల్ ఫోన్లను అందజేయడం జరిగిందని అన్నారు. మొబైల్ పంపిణీ ద్వారా జిల్లాలో సంక్షేమ కార్యక్రమాల పర్యవేక్షణ మరింత సులభతరం అవుతుంది . నరసింగాపురం , పైడిపల్లి , పానకం అంగన్వాడి సెంటర్లలో నూతనంగా 3 ఆయా పోస్టులను కూటమి ప్రభుత్వం నియమించింది. ఎంపికైన వారికి నియామక పత్రాలను ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి టిడిపి ఓ ప్రదీప, సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ రాజు మృతి పట్ల సంతాపం

**– మౌనం పాటించిన నరసింహ యాదవ్**



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతిలో నరసింహ యాదవ్ మాట్లాడుతూ ఊహ తెలిసినప్పటి నుంచి టిడిపి పార్టీలో ఆయన అభిమానులుగా కొనసాగుతూ ఉన్నాం తదనంతరం ఎన్టీఆర్ యువసేన కార్మికులుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పనిచేసే ఐదు సంవత్సరాల రెండు నెలల 24 రోజులు తిరుపతి తెలుగుదేశం కమిటీ సభ్యులు అధ్యక్షునిగా కొనసాగాను. ఎన్టీఆర్ అభిమాని నేను ఎన్టీఆర్ రాజు మా అందరికీ ఆదర్శ ప్రియుడు. ఆయన చనిపోయినప్పుడు పార్లమెంట్ తెలుగుదేశం అధికార పార్టీ హోదాలో ఉండి నడిపించి నందుకు గాను పచ్చ జెండా కప్పి ఆయనకు నివాళులర్పించడం జరిగింది. అభిమానిగా ఉండే వ్యక్తి ఈ రాష్ట్రం కోసం పార్టీ కోసం ఎనలేని సేవలు చేశారు ఆయన వెళ్లేటప్పుడు పార్టీ జెండాను ఆయన కప్పడం తర్వాత దహన సంస్కారాలు చేయడం జరిగింది. ఎన్టీఆర్ రాజు తిరుమలలో 181 మందికి లైసెన్స్ ఇవ్వడం అదొక చరిత్రగా మిగిలింది. ఎన్టీఆర్ అభిమాన సంఘాలు స్థాపించినప్పుడు ఒక సామాన్యుని వ్యక్తిగా ఎన్నో సేవలు చేశాడు ఎన్టీఆర్ ఇంటికి సంబంధించి ఏ కార్యక్రమమైనా సరే మన ఎన్టీఆర్ రాజు వెళ్లి కార్యక్రమంలో పాల్గొనేవారు ఎవరికి ఏ ఆపద జరిగినా ఏ ఇబ్బంది జరిగినా ఎన్టీఆర్ రాజు వెళ్లి ఆయన వంతు సమస్యను తీర్చేవాడు. ఎన్టీఆర్ రాజు విగ్రహం పెట్టాలని అనుకున్నా సరే ముఖ్యమంత్రి వస్తానని అన్నారు అందరు కలిసి ఆయన అభిమానులుగా ఎన్టీఆర్ రాజు విగ్రహానికి నాంది పలికారు ఆయన ఆదర్శంగా తీసుకొని పదిమందికి మేలు చేయాలని కోరుకుందాం. తిరుమల టీడీపీ నాయకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# రాష్ట్ర స్థాయి యువజనోత్సవాల్లో జిల్లా ప్రథమ స్థానం

### విజేతలను అభినందించిన జిల్లా కలెక్టర్



**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ యువజనోత్సవాల్లో భాగంగా రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యువజనోత్సవ పోటీలలో జిల్లా కళాకారులు ప్రథమ స్థానం కైవశం చేసుకున్నట్లు సెట్విన్ కార్యనిర్వాహణాధికారి డాక్టర్ పి.యశ్వంత్ తెలిపారు. రాష్ట్ర స్థాయి యువజనోత్సవాల్లో ఎం.చంద్రశేఖర్(జానపద గీతం గ్రూపు), బి.హర్షితారెడ్డి(స్టోరీరైటింగ్) ఎంరాల్డ్ డిగ్రీ కళాశాల రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి బహుమతులు అందుకున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు వీరు 2026 జనవరి 12న న్యూ ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి యువజ నోత్సవ పోటీలో పాల్గొనేందుకు రాష్ట్రం తరపున అర్హత పొందారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం కేవశం చేసుకున్న జిల్లా యువ కళాకారులను జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌తో పాటు సెట్విన్ మేనేజర్ మోహన్ కుమార్ అభినందించారు.

# కెరీర్ స్ట్రాటజీపై ఇంటరాక్టివ్ వర్క్‌షాప్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రోటరీ క్లబ్, కెరీర్ గైడెన్స్ అండ్ ఒకేషనల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో పద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులకు కెరీర్ స్ట్రాటజీపై ఇంటరాక్టివ్ వర్క్షాపు నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ఎస్వీయూ ఎంప్లాయిమెంట్ డిప్యూటీ చీఫ్ టి.శ్రీనివాసులు హాజరై విద్యార్థులు కెరీర్ గైడెన్స్‌కు కౌన్సిలింగ్ ఇచ్చారు. అధ్యయన నైపుణ్యాలను ఏలా అభివృద్ధి చేసుకోవాలో, కెరీర్ మార్గాలు, ఉపాధి, ఉద్యోగావకాశాలు, ఇంటర్న్‌షిప్ వంటి ప్రధాన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ సి భువనేశ్వరి, కెరీర్ గైడెన్స్ అండ్ వొకేషనల్ సర్వీసెస్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎంసీ రెడ్డెప్ప రెడ్డి, రోటరీ క్లబ్ ట్రెజరర్ డాక్టర్ నాగేంద్ర కుమార్, సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



# టిడిపి తిరుపతి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ముని రామయ్య



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీగా , తిరుపతి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఆర్ ముని రామయ్యను నియమిస్తూ బుధవారం పార్టీ అధిష్టానం ప్రకటించారు. ఆర్ ముని రామయ్య గతంలో టిడిపి తిరుపతి పార్లమెంటు కార్యదర్శి పదవిలో కొనసాగారు. పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతంతో పాటు అధికారంలోకి రావడా నికి కీలకంగా పని చేశారు. తిరుపతిలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు గెలుపు కోసం విశేషంగా కృషిచేసి ఆయన క్లస్టర్ డివిజన్లో అత్యధిక మెజార్టీ వచ్చేలా పనిచేశారు. ఆర్ ముని రామయ్య సేవలను గుర్తించిన తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆయనను టిడిపి తిరుపతి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా మరో మారు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ముని రామయ్య మాట్లాడుతూ తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో తెలుగుదేశం పార్టీ బలోపేతం చేయడంతో పాటు కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందు కు శక్తివంచన లేకుండా సైనికుని లాగా పని చేస్తానని తెలిపారు. తనకు ఈ పదవి రావడా నికి సహకరించిన తెలుగు దేశంపార్టీ అధినేత నారాచంద్రబాబు నాయుడు, యువ నాయ కులు విద్యామంత్రి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు పనపాక లక్ష్మి, ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మ, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులకు ఆర్.మునిరామయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మత్స్యకారులు అవసరాలు అడిగి తెలుసుకున్న కొల్లు పెద్ది రాజు

**తడ, మేజర్‌న్యూస్:** తడ మండలం బీవీ పాలెంలో ఏపి మత్స్యకార సంక్షేమ, అభివృద్ధి చైర్మన్ కొల్లు పెద్ది రాజు, ఏపి రాష్ట్ర బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్, బివి పాలెం ల్యాండింగ్ సెంటర్లో తడ మండల మత్స్యకారులతో, మత్స్య అభివృద్ధి అధికారి, టిడిపి నాయకులు, మత్స్యకారులు, విఎఫ్ఎలు, సాగర్ మిత్రలతో సంభాషించారు. మత్స్యకారులకు అవసరమైన పథకాల వాళ్ళ అవసరాలను అడిగి తెలుసుకొని, ప్రభుత్వ నుండి రావాల్సిన పథకాలను, ప్రతి అవసరాన్ని గుర్తు ఎరిగి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘం నాయకులు, టిడిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# జనవరిలోగోవిందరాజస్వామివారికి విశేష ఉత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయంలో జనవరి నెలలో జరుగనున్న విశేష ఉత్సవాల వివరాలు ఇలా ఉన్నాయి. జనవరి 1న రోహిణి నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు రుక్మిణి, సత్యభామ సమేత శ్రీపార్థసారధి స్వామి వారు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. జనవరి 2, 23వ తేదీల్లో శుక్రవారం సాయంత్రం 6 గంటలకు శ్రీ ఆండాళ్ అమ్మవారు ఆలయ మాడ వీధుల్లో భక్తులను అనుగ్రహిస్తారు. జనవరి 3న పౌర్ణమి గరుడసేవ ౹జనవరి 5న శ్రీ గోవిందరాజస్వామివారు రామచంద్రతీర్థ కట్టకు వేంచేపు. జనవరి 7 నుండి 13వ తేదీ వరకు శ్రీ ఆండాల్ అమ్మవారి నీరాటోత్సవం. జనవరి 14న భోగి తేరు. జనవరి 15న మకర సంక్రాంతి. జనవరి 16న గోదా కల్యాణం జనవరి 17న కనుమ పండుగ సందర్భంగా పార్వేటి ఉత్సవం. జనవరి 18 నుండి ఫిబ్రవరి 10వ తేదీ వరకు అధ్యయనోత్సవాలు జనవరి 20న శ్రవణా నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు ఉభయనాంచారులతో కలిసి శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి నాలుగు మాడ వీధుల్లో భక్తులను అనుగ్రహిస్తారు. జనవరి 25న రథసప్తమి. జనవరి 27 నుండి ఫిబ్రవరి 1వ తేదీ వరకు తెప్పోత్సవాలు.

# తహసీల్దార్ సుశీల కాదండి లోకేశ్వరి

### తహశీల్దార్ ఆఫీసులో సమాచార హక్కుచట్టంకు తూట్లు
### సమాచార హక్కు చట్టం బోర్డులో తహశీల్దార్, ఉపహ తహశీల్దార్ పేర్లను మార్చని వైనం

**ఐరాల, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ అధికార్లు పర్యవేక్షణ కరువైనందున ఐరాల మండల. తహశీల్దార్ కార్యాలయంలో ప్రస్తుతం ఐరాల మండల తహశీల్దార్, ప్రజా సమాచార అధికారిగా పి.సుశీల కాదండి! లోకేశ్వరి అలాగే ఉప తహశీల్దార్, సహాయ ప్రజా సమాచార అధికారిగా ఎస్.కె.హమీద్ భాషా కాదండి! ఢిల్లీఫ్ కుమార్‌లు విధులు నిర్వహిస్తున్నారు. ఐరాల మండల రెవిన్యూ శాఖ కార్యాలయం ముందు భాగంలో రెవెన్యూశాఖ అధికార్లు సమాచార హక్కు చట్టం-2005 బోర్డు ఏర్పాటు చేశారు. అయితే తహశీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కుచట్టం తూట్లు పొడుస్తున్నారు. మండల రెవెన్యూశాఖ తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్ లు బదిలీ పై వెళ్ళితే వెంటనే నూతనంగా ఆస్థానంలో బాధ్యతలు స్వీకరించిన అధికార్ల పేర్లు, వారి హోదా బోర్డులో తెలియజేయబల్సి ఉంది. అయితే జిల్లాఅధికార్లు పట్టించుకోక పోవడం చేత కనీసం ప్రజా సమాచార హక్కు చట్టం 2005 బోర్డులో పేర్లు మార్చుదంలో ఐరాల మండల రెవెన్యూశాఖ అధికార్లు సమాచార హక్కు చట్టం బోర్డులో గత ఏడాది తహశీల్దార్ పి.సుశీల పదవివిరమణ చేయడం చేత అప్పటి డిప్యూటీ తహశీల్దార్ సుధాకర్‌ను ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా నియమించారు. ఉప తహశీల్దార్‌గా పెనుమూరు మండల తహశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కె.మహేష్ కుమార్‌ను ఐరాల మండల ఇన్ ఛార్జి తహశీల్దార్‌గా జిల్లాకలెక్టర్ నియమించారు. అనంతరం లోకేశ్వరి ఐరాల మండల తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్నారు. రెండేళ్ళు క్రితం తహశీల్దార్‌గా పి.సుశీల, ఉపతహశీల్దార్‌గా, సహాయ ప్రజాసమాచార అధికారి. ఎస్.కె అమీద్ భాష పేర్లు ఉండటం చేత మండల ప్రజలు అబోర్డు చూసినప్పుడు అర్థం కాని పరిస్థితిలో పడ్డారు. తహశీల్దార్‌గా లోకేశ్వరి ప్రజాసమాచార అధికారిగా, ఢిల్లీఫ్ కుమార్ ఉప తహశీల్దార్, సహాయక ప్రజా సమాచార అధికారిగా విధులు నిర్వహిస్తున్న సమాచారా హక్కు చట్టం బోర్డులోమాత్రం నేటికి ఐరాలమండల తహశీల్దార్ పి.సుశీల, ప్రజా సమాచార అధికారి, ఉప తహశీల్దార్ ఎస్ హమీద్ భాషా సహాయ ప్రజా సమాచార అధికారి పేర్లు దర్శనం మిస్తుంది. తహశీల్దార్ లోకేశ్వరి, ప్రజా సమాచార అధికారి, ఢిల్లీఫ్ కుమార్ ఉప తహశీల్దార్, సహాయక ప్రజా సమాచార అధికారిగా పేర్లు మార్చకపోవడం గమనార్హం. దీనిని బట్టి చూస్తే కనీసం రెవెన్యూశాఖ అధికార్లు కు సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన లేదని సమాచార హక్కు చట్టం బోర్డు చూస్తానే అర్థమవుతుంది. కావున ఎప్పటికైనా సంబంధిత రెవెన్యూశాఖ అధికార్లు స్పందించి సమాచార హక్కు చట్టం 2005 బోర్డులో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న తహశీల్దార్, ప్రజా సమాచార అధికారి, లోకేశ్వరి,ఉప తహశీల్దార్, సహాయక ప్రజాసమాచార అధికారి దిల్లీఫ్ కుమార్ పేర్లు నమోదు చేయాలని మండలంలోని పలువురు ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ లో ట్రాన్స్‌కాథెటర్ హృదయ వాల్వ్ చికిత్సలు

– తిరుపతిలో విజయవంతమైన ట్రాన్స్‌కాథెటర్ హృదయ వాల్వ్ శస్త్రచికిత్స



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతిలోని ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ నందు హృదయ వైద్యంలో మరో కీలక మైలురాయిని సాధించింది. అత్యంత ప్రమాదకర స్థితిలో ఉన్న 80 ఏళ్ల వృద్ధ రోగికి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి, రాయలసీమ ప్రాంతంలోనే అత్యాధునిక ట్రాన్స్‌కాథెటర్ హృదయ వాల్వ్ చికిత్సలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ శస్త్రచికిత్సలో బెలూన్ ఎక్స్‌పాండబుల్ వాల్వ్ ఉపయోగించడం ద్వారా, శస్త్రచికిత్స అవసరం లేకుండా అత్యంత క్లిష్టమైన హృదయ వాల్వ్ సమస్యను విజయవంతంగా పరిష్కరించారు. ఈ సందర్భంగా బుధవారం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆసుపత్రి వైద్య బృందం ఈ అరుదైన వైద్య విజయానికి సంబంధించిన వివరాలను మీడియాతో పంచుకుంది. ఈ సందర్భంగా డా. అభిషేక్ కాశా మాట్లాడుతూ అధిక వయస్సు హై రిస్క్ ఉన్న రోగులకు ట్రాన్స్‌కాథెటర్ హృదయ వాల్వ్ శస్త్రచికిత్స ఒక వరం లాంటిది. ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండా, ఆధునిక సాంకేతికతతో ఈ చికిత్సను విజయవంతంగా నిర్వహించ కలిగామని తిరుపతిలో ఈ స్థాయి చికిత్స అందుబాటులోకి రావడం హృదయ వైద్య రంగంలో ఒక కొత్త అధ్యాయం అని తెలిపారు. డా. శ్రీధర్ ముని (చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్) మాట్లాడుతూ ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్‌లో అత్యాధునిక క్యాథ్ ల్యాబ్ సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్య బృందం, 24/7 క్రిటికల్ కేర్ మద్దతు వల్ల ఇలాంటి క్లిష్టమైన హృదయ చికిత్సలు సాధ్యమయ్యాయి. మెట్రో స్థాయి వైద్య సేవలను రాయలసీమ ప్రజలకు అందించడమే మా లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా. సునంద కుమార్ రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్, డా. ఎస్.వి. ప్రసాద్ మేనేజింగ్ డైరెక్టర్, డా. ప్రతిమ చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్, డా. పి. సుమంత్ రెడ్డి ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, డా. శ్రీకాంత్ అనస్థీషియాలజిస్ట్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి ఆర్టీసీ ఉద్యోగ సమస్యలు పరిష్కరించాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో పరిధిలో ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యలపై 4 వదశ పోరాటంలో భాగంగా బుధవారం జిల్లాలో శ్రీకాళహస్తి డిపో పరిధిలో ఆర్టీవో అధికారులను కలిసి మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వీపీ రావు, రావు , డిపో అధ్యక్షులు మురళి, డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ మణ్యం, డిపో చైర్మన్ సాధిక్, డిపో కార్యదర్శి శివ కుమార్, గ్యారేజ్ కార్యదర్శి కృష్ణ, కమిటీ నాయకులు ఖాన్, సైదా, అంకులయ్య తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## నూతన ఎస్ఐకు మండల టిడిపి నేతలు అభినందనలు



కార్వేటి నగరం, మేజర్‌న్యూస్: మండలా నికి నూతన ఎస్ఐగా తేజస్విని ఇటీవల పదవీ భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బుధవారం టిడిపి మండల ప్రధాన కార్యదర్శి వి. రాజన్‌నే తృత్వం లో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, ఆధ్వర్యం లో సింగల్ విండో అధ్యక్షులు జనార్దన్ రాజు, రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు రవి యాదవ్, ఉపాధ్యక్షులు సోమశేఖర్, మాజీ ప్రధాన కార్యదర్శి హేమంత్ రెడ్డి సీనియర్ నాయకులు కలిసి మర్యాద పూర్వకంగా ఆమెకు పుష్ప గుచ్చాలతో అభినందనలు తెలిపారు.

## క్రైస్తవలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

– శ్రీకాళహస్తి స్కిమ్స్ కాలేజీ కరస్పాండెంట్ మిద్దెల హరి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి డివిజన్ క్రైస్తవ లకు క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలందరికీ మాజీ ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ ఆపో్ డైరెక్టర్ మిద్దెల హరి బుధవారం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ వేడుకలను రాష్ట్ర ప్రజలు ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ఏసుక్రీస్తు ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ప్రేమ, దయ, శాంతి గుణాలు అలవర్చుకోవాలని వివరించారు.

## ప్రైవేట్ పాఠశాలలో క్రిస్మస్ సందడి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పలు ప్రైవేట్ కాన్వెంట్లు కాలేజీ పిల్లలు కిస్మస్ సందడి నెలకొంది. శ్రీ సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం ముందస్తుగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతికి, సంతోషానికి చిహ్నం క్రిస్మస్ పండుగ అని, భారతదేశం మతసామరస్యానికి ప్రతీకఅన్నారు. జీసస్ శాంతికి ప్రతిరూపమని అలాంటి వారి నుంచి అందరు తమకు చెడు చేసినా మంచిని పంచే తత్వా ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలన్నారు. చిన్నారులు క్రీస్తు జనన రూపకమును చక్కగా ప్రదర్శించారు. చిన్నారులు మరియమ్మ, ఏసేపు, దేవదూతలు, జ్ఞానులు, హేరోజు రాజు, శ్యాస్తులు, గొల్లలు, క్రిస్మస్ ట్రీ తదితర వేషధారణలతో చిన్నారులను అలరించారు. అనంతరం కేక్కు కట్ చేసి చిన్నారులకుపంచి పెట్టారు. చిన్నారులు వేసిన పలు వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## "ఏఐ ఆధారిత సుస్థిర సాంకేతికతలపై ఎంబీయూ రీసెర్చ్ కాన్‌క్లేవ్-2025"

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** శ్రీసాయినాథ్ నగర్ లోని మోహన్ బాబు యూనివర్సిటీ లో మంగళవారం రీసెర్చ్ కాన్క్లేవ్–2025 "ఎఐ–డ్రివెన్ సస్టైనబుల్ టెక్నాలజీస్ ఫర్ ఎనర్జీ, హెల్త్ అండ్ సొసైటీ" ను విజయ వంతంగా ప్రారంభించారు. ఈ రెండు రోజుల కార్యక్రమం ద్వారా పరిశోధన, వినూత్న ఆవిష్కరణలు, అంతరశాఖల అధ్యయనాలపై విశేష చర్చలు జరిగాయి. కాన్క్లేవ్‌లో 300కు పైగా పరిశోధకులు, 200 మంది విద్యార్థులు వివిధ విభాగాల నుంచి చురుకుగా పాల్గొన్నారు. కాన్క్లేవ్‌లో 290 పరిశోధనా పోస్టర్లు ప్రదర్శించబడటం విశేషంగా నిలిచింది. వీటిలో దాదాపు 20 పరిశోధనలు పేటెంట్ సాధించే అవకాశాలు ఉన్నవిగా గుర్తించబడటం, యూనివర్సిటీలో పెరుగుతున్న ఇన్నోవేషన్, మేధాసంపత్తి సృష్టిపై ఉన్న దృష్టిని ప్రతిబింబించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన , వైస్ ఛాన్సలర్, ఎస్‌విమ్స్, తిరుపతి, ప్రొఫెసర్ ఆర్. వి. కుమార్ ప్రేరణాత్మక మరియు దూరద ృష్టిగల ప్రసంగం చేశారు. భారతీయ జీవనశైలి, ఆరోగ్య వ్యవస్థలు, కృత్రిమ మేధస్సు, సాంకేతికతల సమన్వయం ద్వారా సుస్థిర పరిష్కారాలు సాధ్యమవుతాయని ఆయన వివరించారు. అదేవిధంగా దమ, సీఎస్ఆర్సీ, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం, ఐఐటీ తిరుపతి, డీన్ డా.. అనిల్ కుమార్,గాఢమైన పరిశోధనలపై ఆధారపడిన ఇన్నోవేషన్ ఎలా సుస్థిర సాంకేతిక పరిష్కారాలుగా మారుతుందో విశ్లేషించారు. ఈ కాన్క్లేవ్‌ను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నాగరాజ్ రామ్‌రావు నేతృత్వంలో నిర్వహించగా, రిజిస్ట్రార్ డా. కె. సారథి పరిపాలనా సహకారం అందించారు. డీన్ (రిసెర్చ్ అండ్ ఇన్నోవేషన్) ప్రొఫెసర్ అవిరేని శ్రీనివాసులు, స్కూల్ డీన్లు, డిప్యూటీ డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థుల సమిష్టి భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం ఘనవిజయం సాధించింది. ఈ రీసెర్చ్ కాన్క్లేవ్ జాతీయ, అంతర్జాతీయ ప్రాధాన్యతలకు అనుగుణంగా పరిశోధన, ఇన్నోవేషన్ సంస్కృతిని పెంపొందించడంలో మోహన్ బాబు యూనివర్సిటీ యొక్క నిబద్ధతను మరోసారి చాటింది.



## గిరిజనులపై దాడి చేసిన అధికారులను విధుల నుండి తొలగించాలి

– భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు గణపతి డిమాండ్



**వి.కోట, మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలం ఇనుమూరు గిరిజనులపై దాడి చేసిన పోలీస్, రెవెన్యూ అధికారులను విధుల నుండి తొలగించాలని భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు యువ గణపతి, డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నో ఏళ్ల నుండి ఇనుమూరు ఎస్టి 57 కుటుంబాలు ఆ భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాలు పోషించుకునే వారని వివరించారు.నిరుపేదలైన గిరిజనుల పొట్ట కొట్టడానికి కన్నేసిన గిరిజనేతరులు ఇచ్చే ఎంగిలి మెతుకులకు కక్కుర్తి పడి పోలీస్, రెవిన్యూ అధికారులు మొక్కజొన్న పంటలను సైతం ట్రాక్టర్లతో తొక్కించడం సిగ్గుచేటు అన్నారు.ప్రభుత్వ భూములు కోకొల్లలుగా ఉన్నప్పటికీ ఒక సెంటు భూమి ఇవ్వలేని అధికారులు భూమినే నమ్ముకొని బతుకుతున్న గిరిజనుల జీవనాడిగా ఉన్న పంటలను నాశనం చేయడం దుర్మార్గమన్నారు. మోసం, హత్యలు అత్యాచారాలు చేసే వారిపై ఝులిపించాల్సిన పోలీసు లాఠీలు కూటికి లేని గిరిజనులను కొట్టి గాయపరచడం చూస్తుంటే కంచె చేను మేసినట్టు ఉందన్నారు.తమ భూముల్లో ఉన్న పంటను దక్కించుకోవడానికి అక్కడకు వచ్చిన అధికారులను మహిళలు కాళ్లు పట్టుకొని బ్రతిమలాడినా మగ పోలీసులు మహిళలు, వృద్ధులు అని చూడకుండా విచక్షణారహితంగా దాడి చేసి గాయపరచడం ఏమిటని ప్రశ్నించారు. సివిల్ మ్యాటర్ లో బాధితులకు రెవిన్యూ అధికారులకు సమస్య ఉంటే పోలీసులు పర్యవేక్షించాలే గాని దాడి చేసి గాయ పరిచే అధికారం ఎవరిచ్చారు అన్నారు. ఇప్పటికే ఆ భూములపై హైకోర్టులో కేసు ఉన్నప్పటికీ అధికారులు ఏ విధంగా ప్రొటెక్షన్ ఇచ్చారో గిరిజనులకు సమాధానం చెప్పాలన్నారు. పేదలు ,నిరుపేదలకు అన్యాయం జరిగినప్పుడు న్యాయం చేయాలని కాళ్లు పట్టుకొని వేడుకున్న కదల లేని అధికారులు గిరిజనేతరులకు ఆ భూములను కట్టబెట్టాలనే ఉద్దేశ్యంతో కోర్టు ఆదేశాలు లెక్కచేయకుండా భూముల్లోకి రంగ ప్రవేశం చేయడం దుర్మార్గమన్నారు. ఈ విషయమైనా రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నత అధికారులు చొరవ తీసుకొని గిరిజనులను దౌర్జన్యం చేసి గాయపరిచిన అధికారులను సస్పెండ్ చేయాలని. సదరు భూములు గిరిజనులకే దక్కే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

## సామాన్యులకు సైతం చేరువవుతున్న సాంకేతిక పరిజ్ఞానం

**ఆధునిక ప్రజల అవసరాలను తీర్చే అవర్స్ యూనిటి యాప్**

**"అవర్స్ యూనిటి" అనే యాప్ లోగోను ఆవిష్కరించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** సాంకేతిక పరిజ్ఞానం సామాన్యులకు సైతం చేరువవుతోంది. ఆధునిక ప్రజల అవసరాలను తీర్చే సరికొత్త "అవర్స్ యూనిటీయాప్" అందుబాటులో కొచ్చింది. స్మార్ట్ ఫోన్లో "అవర్స్ యూనిటి" అనే యాప్‌ను డౌన్ లోడ్ చేసుకుంటే పలు సేవలను ఇందులోనే వేగంగా పొందవచ్చు. ఈ నేపథ్యం



లో ఈ"అవర్స్ యూనిటి" యాప్ లోగోను చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆవిష్కరించారు. అవర్స్ యూనిటి" యాప్ రూపకర్తను ఆయన అభినందించారు. కొత్తగా రూపొందించిన ఈ యాప్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా సేవలందించనుంది. వినియోగదారులకు కావలసిన ఆహార పదార్థాలు, ఫ్యాషన్ డెలివరీ, గృహాలకు సంబంధించిన ప్లంబర్, ఎలక్ట్రీషియన్, సురక్షితమైన రవాణాకు సంబంధించిన అన్ని సేవలను ఈ యాప్ ద్వారా సులభంగా, వేగంగా పొందవచ్చు అన్నారు.

## 26న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి పర్యటన



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈనెల 26వ తేదీ ఉదయం 8 గంటలకు మండల పరిధిలోని ఈడిగ పల్లె పంచాయతీలో పర్యటనను ప్రారంభించి మంగళం పంచాయతీతో పర్యటన ముగిస్తారని ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి మేజర్‌న్యూస్‌కు తెలిపారు.


## నేడు క్రిస్మస్ వేడుకలకి ఎంఎంసి చైర్మన్

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** నేడు మండలంలోని చెంబేడు గ్రామం నందు దక్షిణ ఆంధ్ర లూథరన్ చర్చ్‌లో జరగనున్న క్రిస్మస్ వేడుకల్లో నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్,సూళ్లూరుపేట నియోజ కవర్గ జనసేన పార్టీ ఇంచార్జి ఉయ్యాల ప్రవీణ్ ముఖ్య అతిధులు గా పాల్గొననున్నట్లు జనసేన పార్టీ మండల అధ్యక్షులు మల్లాం విజయ్ ఒక ప్రకటనలో తెలిపారు. వారు మీడియాతో మాట్లాడుతూ మండలంలోని జనసేన పార్టీ మండల నాయ కులు, కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని ఒక పిలుపు నిచ్చారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కడ పిడి ఆకస్మిక తనిఖీ

**శాంతిపురం మేజర్‌న్యూస్:** శాంతిపురం మండలంలోని రాళ్ళబూదుగురు ప్రాథమిక ఆరోగ్య



కేంద్రం శాంతిపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కడ పీడి వికాస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలో అందించే వైద్య సేవలు, తదితర అంశాలపై చర్చించారు. కడ పీడి వికాస్ మాట్లాడుతూ వైద్య సేవల నిమిత్తం వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన నిధులను కడ ద్వారా విడుదల చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పివి నాగరాజు, విజయ రామిరెడ్డి, ఆర్ఎస్ మని,జయరాజు, కుమార్, మంజునాథ్, శ్రీనివాసులు, నాగభూషణం మెడికల్ ఆఫీసర్ వంశీకృష్ణ మెడికల్ ఆఫీసర్ శివకుమారి పాల్గొన్నారు.

## విద్యాస్ వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో అంబరాన్నంటిన క్రిష్మస్ సంబరాలు

**శాంటక్లోస్, ఏంజెల్స్ వేషధారణలో అలరించిన విద్యార్థులు**

**బి ఎన్ కండ్రిగ మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని విద్యాస్ వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో డైరెక్టర్ విద్యాప్రకాష్ రెడ్డి అధ్యక్షతన ప్రిన్సిపాల్ మేరీ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ సంబరాలును ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యాప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ మన అందరినీ మానవత్వ సేవలో ప్రేరేపి స్తూ, మెరుగైన భవిష్యత్తు కోసం ప్రేరణ ఇస్తుందని,సాటి మనిషిపై ప్రేమ, కరుణ,దాత్రుత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు అని ఆ కరుణామయుని దీవెనలు విద్యార్థుల అందరికీ ఉండాలని, బి యన్ కండ్రిగ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు మరియు మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు శాంటక్లోస్, ఏంజెల్స్ వేషధారణతో



అలరించి, తోటి విద్యార్థులను ఆనందింప చేశారు. అనంతరం స్వీట్స్, చాక్లెట్స్ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో విద్యాస్ వికాస్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బజరంగ్‌దళ్ దాడులకు వెనక్కి తగ్గే ప్రసక్తి లేదు

**ఎస్వీయూలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు**



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** బజరంగ్ దళ్ తాటాకు చప్పుళ్లకు విద్యార్థి సంఘాలు బయపడి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. బుధవారం లౌకిక విలువలు ప్రతిబింబించేలా ఎస్వీయూ పరిపాలన భవనం ఎదుట విద్యార్థి సంఘాల ఐక్య వేధికగా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సుమారు పది విద్యార్థి సంఘాల పైగా హాజరైన ఈ కార్యక్రంలో విద్యార్థి సంఘాల నాయకులు కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడులను నిర్వహించారు. వారు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ప్రభుత్వ నిధులతో నడుస్తుందని, ఇక్కడ అన్ని మతాలు సమానమని స్పష్టం చేశారు. మైనారిటీలపై బజరంగ్ దళ్ వంటి సంఘాల కార్యకర్తలు దాడులకు దిగితే భయపడే ప్రసక్తి లేదని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో అన్ని మతాలకు సంబంధించిన పండుగలను విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహిస్తూ ఐక్యతను చాటుతామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి ప్రతి జిల్లాలోని కలెక్టర్లు వరకు సెమీ- క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నారని, కానీ విశ్వవిద్యాలయ అధికారులు వీసీ, రిజిస్ట్రార్, రెక్టర్లు మాత్రం కేవలం ఒక మతానికి సంబంధించిన కార్యక్రమాలకు మాత్రమే హాజరవుతున్నారని విమర్శించారు. స్వయానా శ్రీ వెంకటేశ్వర స్వామి రెండవ భార్య బీబీ నాంచారి ఒక ముస్లిం మహిళ అని గుర్తుచేస్తూ, అలాంటి చారిత్రక నేపథ్యం ఉన్న విశ్వవిద్యాలయంలో అన్ని మతాలకు సంబంధించిన కార్యక్రమాలకు అధికారులు ఎందుకు హాజరు కావడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్సిటీల కో-కన్వీనర్ అశోక్ కుమార్, వైఎస్ఆర్సీపీ ఎస్వీయూ విద్యార్థి విభాగం వర్సిటీ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, నెల్స వ్యవస్థాపకుడు సుందర్ రాజు, పీడీఎస్యూ జిల్లా కార్యదర్శి లోకేష్, ఎన్ఎస్ఈయూఫ్ జిల్లా అధ్యకుడు శివబాలాజీ ఏపీ.విహెచ్ఎస్ రాష్ట్ర అధ్యకుడుముని,ఎస్ఎఫ్ఐ వర్సిటీ కార్యదర్శి వినోద్, గర్ల్స్ కన్వీనర్ పవిత్ర, నాయకులు ప్రకాష్, మహేష్, మణి, తిప్పేస్వామి, విజయ్, యుగంధర్, అనిత, అంజి పాల్గొన్నారు.

## ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు -సురేష్ కుమార్


**పలమనేరు, మేజర్‌న్యూస్:** క్రిస్మస్ పండుగ నేటి దినాలలో రంగు రంగుల వెలుగులతో కాంతులతో పంటి,పండుగలు జరుపు కుంటున్నారు. ఇండ్లకు కొత్త రంగులతో ముస్తాబు చేస్తారు.ఈ పండుగ రోజున ఆలయాలకు వెళ్లి క్రీస్తును ఆరాధించి,ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటారు. క్రిస్మస్ అనగా క్రీస్తును ఆరాధించుట. ఆనాడు యేసు పుట్టిన దినాన శిశువుగా ఉన్న యేసును ఆరాధించిన వారు తల్లి,సంరక్షకుడైన యోసేపు, దేవదూతలు గొర్రెల కాపరులు జ్ఞానులు. ఆరాధించుట అనగా స్తుతించుట మహిమ పరచుట, కీర్తించుట పాటలు పాడుట. క్రిస్మస్ పండుగ ఆనాడు ఇద్దరితో మొదలై తల్లి అయిన సంరక్షకుడైన యోసేపు, కొందరి గొర్రెల కాపరులు, ముగ్గురు జ్ఞానులు, దేవదూతలతో ప్రారంభమైన, నేడు కొన్ని కోట్ల మంది ఈ పండుగను జరుపుకోవటం నిజముగా హృదయాలకు ఆనందమే. ఏసు ఎందుకు జన్మించాడు? దీనికి ప్రధాన కారణము సృష్టికర్త అయిన దేవుడు ఈ లోకాన్ని ప్రేమించాడు.ఈ లోకాన్ని ప్రేమించిన దేవుడు లోకాన్ని చూసినప్పుడు పాపముతో నిండి ఉన్నది. ఈ పాపము వలన ప్రతి మానవుడు మరణానికి అనగా శరీరమరణము మాత్రమే కాదు ఆత్మ మరణముకు కూడా పాత్రుడు అగుచున్నాడు. "పాపము వలన వచ్చు జీతము మరణము" ప్రతి మానవుడు చేసిన పాపము వలన మరణమునకు పాత్రుడు అవుతున్నాడు కాబట్టి ఆ మరణము నుండి ప్రతి మానవుని రక్షించాలని సృష్టికర్త అయిన దేవుడు తలంచాడు. కాబట్టి మానవునిలో ఉన్న పాపమును తీసివేయాలి. అంటే పరిశుద్ధ రక్తము ద్వారానే తీసివేయాలి.జంతు రక్తము ద్వారా మానవుని పాపము తీసివేయబడదు. కాబట్టి పరిశుద్ధ మానవుని రక్తము కావాలి. ఈ లోకంలో ఉన్న ప్రతి మానవుడు పాపము చేసినవాడే. పాపములో పుట్టినవాడే పరిశుద్ధుడైన మానవుడు ఎవడును లేదు. కాబట్టి పరిశు ద్ధుడైన మానవుడు కావాలి. అందువలన తండ్రి అయిన దేవుడు తన ఏకైక కుమారుడైన యేసును ఈ లోకంలోకి పంపాడు. పరిశుద్ధాత్మ



వలన కన్య మరియకు ఏసు పరిశుద్ధునిగా జన్మించాడు. పరిశుద్ధుడైన యేసు నందు విశ్వాసముంచు ప్రతివాడు నశించక నిత్యజీవము పొందు తాడు. ఈ లోకములో ఉన్న ప్రతి మానవుడు గ్రహించవల సినది ఏమిటి అంటే మన శరీరమునకు మరణం ఎలాగు ఉన్నదో అలాగే ఆత్మకు కూడా మరణము ఉన్నదని తెలుసుకోవాలి. ఆత్మ మరణము నుండి తప్పించబడాలి అంటే పరిశు ద్ధుడైన రక్షకుడైన యేసు నందు విశ్వాసముంచాలి. విశ్వాసముంచు ప్రతివాడు మరణము నుండి రక్షించబడి నిత్య జీవములోనికి ప్రవేశిస్తాడు. యేసు జన్మించినప్పుడు దేవదూతలు తల్లి సంరక్షకుడైన యోసేపు గొర్రెల కాపరులు, జ్ఞానులు తమ హృదయాలతో ఆత్మతో సత్యముతో ఆరాధించారు. దేవుని ఆశీర్వాదం పొందుకున్నారు. ఆనాడు దేవుని దూతలు గొర్రెల కాపరులకు "నేడు మీ కొరకు రక్షకుడు పుట్టియున్నాడు" అను వర్తమానము అందించినప్పుడు వారు విని యేసును దర్శించి ఆరాధించి స్తుతించి వెళ్లారు. ఆశీర్వాదమును పొందుకున్నారు. నేడు ఈ వర్తమానము చదువుతూ ఉన్న మీకు కూడా దేవుని దూతలు వర్తమానమును పంపియున్నారని గ్రహించి యేసును విశ్వసించి మీ హృదయాలలో ప్రభువైన యేసును అంగీకరించి ఆరాధించి స్తుతించి, రక్షణను నిత్య జీవమును ఆశీర్వాదము పొందుకోవాలని దేవుడు ఆశిస్తూ ఉన్నాడు.దేవుడు మీకు తోడై ఉండును గాక మీకందరికీ సి.ఎస్.ఐ క్రిస్మస్ వి. సురేష్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## టిడిపి తిరుపతి పార్లమెంట్ కార్యదర్శిగా విజయ్ కుమార్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం కార్యదర్శిగా తిరుపతికి చెందిన టిడిపి నేత జె డబ్ల్యూ విజయ్ కుమార్ ను టిడిపి అధిష్టానం నియమించారు. ఈ మేరకు బుధవారం ప్రకటించిన టిడిపి తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ కార్యవర్గ కమిటీలో విజయ్ కుమార్ కు చోటు లభించింది. జె డబ్ల్యూ విజయ్ కుమార్ తిరుపతి సిటీ టిడిపి అధ్యక్షునిగా మూడు పర్యాయాలు పనిచేసి పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కృషి చేశారు. తిరుపతి మున్సిపల్ మాజీ చైర్మన్ స్వర్గీయ కందాటి శంకర్ రెడ్డి ముఖ్య అనుచరుడుగా టిడిపిలో గుర్తింపు తెచ్చుకున్నారు. టిడిపి తిరుపతి నగర అధ్యక్షులుగా పనిచేసిన మూడు పర్యాయాలు తిరుపతిలో పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా పనిచేయడంతో పాటు పార్టీ అధిష్టానం



నిర్ణయించిన ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పనిచేశారు. అయితే మాజీ మున్సిపల్ చైర్మన్ కందాటి శంకర్ రెడ్డి మరణం తర్వాత కొద్ది సంవత్సరాలు పార్టీకి దూరంగా ఉన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీలో చురుకుగా ఉంటూ కూటమి అభ్యర్థి గెలుపు కోసం తన వంతు పాత్ర పోషించారు. పార్టీ అధిష్టానం ఆయన సేవలు అవసరమని గుర్తించి తిరిగి తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం కార్యదర్శిగా జె డబ్ల్యూ విజయ్ కుమార్ ను నియమించారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన తెలుగుదేశం పార్టీ జాతీయ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ నాయకులతోపాటు నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించండి

**ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పి.ఎస్ మునిరత్నం, డాక్టర్ సురేష్ బాబు**



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలో ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రభుత్వ విప్ , ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, లు అన్నారు. అధికారంలో ఉన్నప్పటికీ ప్రతిపక్షంలో ఉన్నప్పటి కసి ఉండాలి. ప్రతి అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలి. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నేతలకు సూచించారు.బుధవారం కుప్పం మునిసిపాలిటీ పరిధిలోని తెలుగుదేశం పార్టీ 14 అనుబంధ కమిటీలతో శిక్షణ తరగతులు నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం మున్సిపాలిటీకి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్న విషయాన్ని కంచల శ్రీకాంత్ క్లుప్తంగా వివరించారు.రానున్న స్థానిక సంస్థ ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికలకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేవా అని తెలుసుకొని, అర్హులైన వారికి ఎవరికైనా అందని పక్షాన వారికి అందేలా బాధ్యత తీసుకోవాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ విద్యా సంక్షేమ మౌలిక వసతుల కార్పొరేషన్ కార్యనిర్వహణ కార్యదర్శి రాజశేఖర్, రెస్కో చైర్మన్ ప్రతాప్ కుమార్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, కుప్పం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సతేంద్ర శేఖర్, మాజీ ఎంపీటీసీ ఉమాపతి నాయుడు, సతీష్, నరేష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## సైబర్ నేరాల పై విద్యార్థులకు అవగాహన

**కుప్పం, మేజర్ న్యూస్:** సైబర్ నేరాల వల్ల మోసపోయిన వారిలో ఎక్కువగా యువత ఉంటున్నారని, ఖచ్చితంగా యువత సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఐ శంకరయ్య ఆధ్వర్యంలో ఎంఎఫ్ సి జూనియర్ కాలేజ్ కళాశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణ అన్నారు.ఈ సందర్భంగా కుప్పం పోలీసు వారు మహిళల పై జరిగే నేరాలు పట్ల మరియు గంజాయి,మాదకద్రవ్యాలు వాడకం వల్ల జరిగే నష్టాలు గురించి హెల్మెట్ వాడకపోవడం వల్ల వాహనదారులుకు కలిగే నష్టాలు గురించి సైబర్ నేరాలు గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు సమాజంలో జరుగుతున్న మంచి చెడ్డలను గమనిస్తూ మెలకువతో ముందుకు సాగాలని.. నేటి యువతరం చెడు వ్యసనాలకు బానిసలై తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని...గుట్కా, గంజాయి, హెరాయిన్, డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు యువత బలికావద్దన్నారు. మంచిగా చదువుకుని ఉన్నత ఉద్యోగాలు సంపాదించుకోవాలన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యతో పాటు మంచి ఆరోగ్యం కోసం నిత్యం యోగా, వ్యాయమం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్, లెక్చరర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్లెపల్లెకూ పశుసంవర్ధక శాఖలు సేవలు విస్తరణ

**ప్రతి పనికీ ముందస్తు ప్రణాళికలు అవసరం**

**పాల దిగుబడిని పెంచేందుకు వినూత్న సంస్కరణలు**



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గంలో మార్పు ఒక్క దగ్గర ఆగదని మరింత మందికి ఆదర్శంగా నిలుస్తోందని, సమన్వయంతో ముందుకువెళ్తే ఫలితాలు తథ్యమని కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్, ఏపీ ఐఐసి డైరెక్టర్ మల్లానూరు ప్రేమ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జిఎం రాజులు స్పష్టం చేశారు. కుప్పం కడ కార్యాలయంలో బుధవారం వ్యవసాయం, సెరికల్చర్ ఉద్యానవన మరియు పశుసంవర్ధక శాఖలు ప్రాంత విస్తరణ, పాలవృద్ధి పై సమావేశంను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్యం పెద్దదైనప్పుడు అందుకు తగ్గ ప్రణాళిక కూడా పక్కాగా ఉండాలని, అప్పుడే అభివృద్ధి సామాన్యుడి దరికి చేరుతుందని అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలైన వ్యవసాయ, ఉద్యానవన, అటవీ, మత్స్య, పశుసంవర్ధక, పట్టుపరిశ్రమల శాఖల పనితీరుపై వారు సంబంధిత శాఖల పనితీరుపై సమీక్షించారు. మండల ప్రత్యేక అధికారులు గ్రామ స్థాయిలో లక్ష్యాలను, సంబంధిత అధికారులకు, సిబ్బందికి తెలిసేలా ఉద్యాన పంటలకు సంబంధించిన వివరాలతో వాట్సాప్ గ్రూపులో చేయడమే కాకుండా వీడియోలు తీసి అప్లోడ్ చేయాలన్నారు. మార్కెట్లో అధిక ఆదాయం వచ్చే పంటలపై అవగాహన కల్పించాలన్నారు. నూతన పశుసంవర్ధకశాఖ సేవా విధానాలతో పల్లె పల్లెకూ పశువైద్యసేవలు విస్తరిస్తున్నామని తెలిపారు.కుప్పం నియోజకవర్గంలో పాల దిగుబడిని పెంచేందుకు వినూత్న సంస్కరణలు పశువుల సంతతి, పాడి పశువుల పోషణ ద్వారా పాల దిగుబడిని పెంచేందుకు వినూత్న సంస్కరణలను తీసుకురానున్నట్లు కడ పిడి వికాస్ మర్మత్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సతీష్ కుమార్ మరియు అధికారులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలి

**సొసైటి అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య**

**-ఓజిలి మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు**

**సొసైటి అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య**



**ఓజిలి,మేజర్ న్యూస్** ప్రేమాభావం, సేవాతత్పరతను క్షమా గుణాన్ని బోధించిన క్రీస్తు జన్మదినమై క్రిస్మస్ పండుగను క్రైస్తవులు సంతోషంగా జరుపుకోవాలని ఓజిలి మండల ప్రజలకు, కురుగొండ గ్రామ ప్రజలకు కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండుగ త్యాగానికి, ప్రేమ, కరుణకు తార్కాణంగా జరుపుకుంటారన్నారు. మండలంలోని క్రిస్టియన్లందరు పండుగను సంతోషంగా, ఆహ్లాదకర వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. క్రిస్టియన్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన తెలిపారు. సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాత్రికేయ మిత్రులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య.క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అన్నారు. క్రిస్మస్ పండుగ వేళ అందరికీ శుభం కలగాలని ఏసు ప్రభును ప్రత్యేకంగా ప్రార్థించారు. క్రీస్తు దీవెనలు అందరికీ చేకురాలని.. ప్రతిఒక్కరూ ఆనందంగా జీవించాలని ఆ ప్రభువును వేడుకున్నారు.

## చిత్తూరు జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడిగా రామచంద్ర నాయుడు (రాము)



**వి.కోట మేజర్ న్యూస్** చిత్తూరు జిల్లా వి.కోట మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు అదేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబానికి ఎంతో సన్నిహితంగా ఉన్న రామచంద్ర నాయుడు అధిష్టానం చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా పార్టీ కేంద్ర కార్యాలయం నిర్ణయం తీసుకుంది. తెలుగుదేశం స్థాపించినప్పటి నుండి పార్టీకి ఎనలేని కృషి చేసి పార్టీ బలోపేతానికి ఎంతో తనవంతు కృషిచేసిన సీనియర్ నాయకుడు అదే విధంగా వి.కోట మండల జడ్పీటిసి గా, మార్కెట్ కమిటీ చైర్మన్గా, మండల అధ్యక్షులుగా అనేక పదవులు దక్కించుకోవడం ప్రజలకు సేవ చేయడం ఎప్పుడూ ప్రజల్లో ఉంటూ ప్రజాసేవకై తన జీవితాన్ని అంకిత చేసిన రామన్నకు ఈరోజు చిత్తూరు జిల్లా తెలుగుదేశం ఉపాధ్యక్షులుగా నియమించడంతో వి. కోట మండల నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఫ్లెమింగో ఫెస్టివల్-2026 ను విన్నూతంగా అందరిని ఆకర్షించేలా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**
**ఫ్లెమింగో ఫెస్టివల్ కు ముఖ్య అతిథిగా హాజరు కానున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**
**క్లౌడ్ మేనేజ్మెంట్ పై పోలీస్ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి..**
**జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి జనవరి 10, 11 తేదీలలో నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ -2026 ను విన్నూతంగా అందరిని ఆకర్షించేలా నిర్వహించాలీ అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక కల్లెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఫ్లెమింగో ఫెస్టివల్-2026 నిర్వహణపై కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ జూ క్యూరేటర్ సెల్వం, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, డి ఆర్ ఓ నరసింహులు, సూళ్లూరుపేట ఆర్ డి ఓ కిరణ్మయి, పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ డా.రమణ ప్రసాద్, డి ఎస్పీ లతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జనవరి 10, 11 తేదీలలో నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ - 2026 ను విన్నూతంగా అందరిని ఆకర్షించేలా నిర్వహించాలీ అని తెలిపారు. ఈ ఫెస్టివల్ నిర్వహణపై ప్రత్యేక ఫ్లెమింగ్ ఫెస్టివల్ కమిటీనీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గత సంవత్సరం మూడు రోజులపాటు ఫ్లెమింగ్ ఫెస్టివల్ ని జరుపుకోవడం జరిగిందని ఈ సంవత్సరం రెండు రోజులు పాటు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పులికాట్- నేలపట్టు, బి వి పాల్యం, అటకానితిప్ప, ఇరక్కం ఐలాండ్ , ఉబ్బలమడుగు, పెరియపాల్యం తదితర ప్రాంతాలల్లో ఏర్పాట్లు చేయుట పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ముఖ్య వేదిక ఉంటుందని, వివిధ స్టాల్స్ , సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు ఉంటుందని తెలిపారు. ఫ్లెమింగో ఫెస్టివల్ చాలా పెద్ద కార్యక్రమం అని ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరుకానున్నారని అందుకు తగ్గ ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. గత సంవత్సరం ఫ్లెమింగ్ ఫెస్టివల్ ను విజయవంతం చేయడం జరిగిందని ఈ సంవత్సరం కూడా విజయవంతంగా జరిగేలా సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అన్ని శాఖలు తమ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో పర్యాటకులను ఆకర్షించేలా సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం జరిగేలా నిర్వహించాలని సూచించారు. బీవి పాలెం నందు బోటింగ్ ఏర్పాటుతో పాటు లైఫ్ జాకెట్ అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. ఈ పర్యాటక ప్రాంతాలలో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని అటకాని తిప్ప పర్యాటక ప్రాంతం వద్ద వ్యూ పాయింట్స్ ఉండేలా చూసుకోవాలని తెలిపారు. పిల్లలు వీవెంట్స్ ను తిలకించేందుకు వీలుగా ప్రత్యేక స్లాట్స్ ను ప్రణాళిక బద్ధంగా రెడీ చేసుకుని ఫెస్టివల్ ని పిల్లలు తిలకించేలా సంబంధిత అధికారులు చూసుకోవాలని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. జనవరిబి 2026 10, 11 వ తేదీలో జరిగే ఫ్లెమింగ్ ఫెస్టివల్ నేపథ్యంలో సంబంధిత శాఖ నోడల్ అధికారులు ప్రతి పర్యాటక కేంద్రాల నందు సందర్శించి ప్రణాళిక బద్ధంగా విధులు నిర్వహించాలని తెలిపారు. మెయిన్ వేదిక వద్ద క్లౌడ్ మేనేజ్మెంట్ నియంత్రణలో పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. వైద్య సేవలు, అంబులెన్స్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఫ్లెమింగ్ ఫెస్టివల్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పర్యాటక సాంస్కృతిక అధికారి ఎం. జనార్ధన్ రెడ్డి, ఏపీటీడీసీ ఈఈ సుబ్రమణ్యం, సంబంధిత జిల్లా అధికారులు పర్యాటక శాఖ సిబ్బంది, ఈవెంట్ ఆర్గనైజర్లు తదితరులు పాల్గొన్నారు.